# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 2, అక్టోబర్ 2023 16 పేజీలు




## చందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే
# రామగుండంను దత్తత తీసుకుంటా

2 లో..

గోదావరిఖని బహిరంగ సభలో ప్రకటించిన మంత్రి కేటీఆర్



గోదావరిఖని, ప్రభాతవార్త: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కోరుకంటి చందర్‌ను అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే రామగుండం నియోజక వర్గంను దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రకటించారు. తెలంగాణ ప్రాంతంలో సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాకు చెందిన రామగుండం నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన దశాబ్ది ప్రగతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

## రైతులకు మేలు చేసిన
# ఏకైక నాయకుడు
# సిఎం కేసీఆర్

**అభివృద్ధికి అండగా నేనుంటా**



2 లో..

- మనసున్న మనోహర్ అన్నను మరోసారి గెలిపించండి
- రాష్ట్ర పురపాలక, ఐటి శాఖల మంత్రి కేటీఆర్ - పంచాయతీగా ఉన్న పెద్దపల్లి నేడు జిల్లా కేంద్రం
- లింక్ కాల్వ నిర్మాణంతో రెండు పంటలకు బ్రహ్మాండంగా, సమృద్ధిగా నీరు

## ఏఎంసీలో అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన చేసిన మంత్రి గంగుల



2వ పేజీలో...

కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త: పచ్చని తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు విషం చిమ్ముతున్నాయని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. వారి మాటలు నమ్మి మోసపోతే, గోస పడక తప్పదన్నారు. కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో కోటి 37లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి గంగుల భూమిపూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

# వృద్ధాశ్రమాలు లేని సమాజం కావాలి

- ప్రేమానురాగాలు, ఆప్యాయతలను ఈనాటి తరానికి అందించాలి
- జిల్లా కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్




జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : వృద్ధాశ్రమాలు లేని సమాజ స్థాపనకు, ప్రేమానురాగాలు, ఆప్యాయతలను ఈనాటి తరానికి వృదులు అందించాలని జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు.

16లో...

# చందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే రామగుండంను దత్తత తీసుకుంటా

మొదటి పేజీ తురువాయి..

దాదాపు నలభై నిమిషాలు మాట్లాడిన మంత్రి కేటీఆర్ అనేక అంశాలపై వివరణాత్మకంగా ఉపన్యాసించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలు జాతీయ స్థాయిలో ముందు వరుసలో ఉన్నాయని, ఈ విషయాన్ని అనేక మంది రాజనీతి తత్వ వేత్తలు, ఆర్థిక వేత్తలు ఈ విషయాన్ని అంగీకరించినట్లు ఆయన గుర్తు చేశారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దశలో నడుస్తున్న క్రమంలో మరో రాజకీయ పార్టీకి కానీ, మరో నాయకుని గురించి కానీ ఆలోచించాల్సిన అవసరం ప్రజలకు లేదని ఆయన తెలిపారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఆయన ఉదహరించారు.

**కేసీఆర్ అంటే నమ్మకం-మోదీ అంటే అమ్మకం...** తెలంగాణ ముఖ్యమ ంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అంటే నమ్మకమని, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అంటే అమ్మకమని, ప్రజలు ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారని మంత్రి కెటిఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు జరిగిన తరువాత బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సింగరేణి దశ తిరిగిందని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థలో రాష్ట్రం వచ్చిన రోజు 14వేల కోట్ల రూపాయలున్న టర్నోవర్ నేడు 38వేల కోట్లకు చేరిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు సింగరేణి కార్మికులకు లాభాల వాటా 18శాతం ఉంటే ఈ రోజు 32శాతానికి అత్యధికంగా పెంచిన కార్మిక పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్పతనాన్ని వివరించారు. సింగరేణి సంస్థ ఆనాడు 419 కోట్ల రూపాయల లాభాలు సాధించిన చరిత్ర ఉంటే ఈ రోజు 2229 కోట్ల వార్షిక లాభాన్ని సాధించి కార్మికులకు 32శాతం వాటాను 700 కోట్ల రూపాయల నగదును పంపిణీ చేస్తోందని, ఈ ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారం జాతికి అంకితం చేసేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆనాడు సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేయని ఇచ్చిన మాటను తప్పాడని తెలిపారు. రామగుండం సభలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఇచ్చిన మాటను తప్పి, కేవలం రెండు, మూడు నెలల్లోనే సింగరేణి సంస్థకు 4 బొగ్గు బ్లాక్‌లను బహిరంగ వేళానికి ప్రైవేటీకరణకు బహిరంగ వేలం పెట్టారని నరేంద్ర మోడీ విధానాని ౖ తెలిపారు. దేశంలో ఉన్న అనేక పరిశ్రమలు ఎల్ఐసి, రైల్వే, ఎల్ఐసి ఎయిర్ ఇండియా లాంటి అనేక భారీ జాతీయ పరిశ్రమలను అమ్మకానికి పెట్టి ఆయన మిత్రులు అంబానీ, ఆదానీలకు కట్టబెట్టి, వారి నుంచి దందా చేసి, వచ్చిన డబ్బులతో దేశంలో ఉన్న రాజకీయ పార్టీలలో చిచ్చు పెట్టి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడని ఆయన ఘాటుగా విమర్శించారు. అదే కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక గడిచిన తొమ్మిది, పది సంవత్సరాల కాలంలో సింగరేణి కార్మికులకు అనేక సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. అప్పటి వరకు ఆగి ఉన్న డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ కెసిఆర్ కొనసాగించారని, వివిధ కారణాలతో డిస్మిస్ అయిన ఉద్యోగులను కూడా 500 మందికి తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించారని, దాదాపు 15,400 మంది డిపెండెంట్ పేరుతో యువకులకు కొత్త ఉద్యోగాలు కల్పించారని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే ప్రజల్లో కెసిఆర్ అంటే నమ్మకం, నరేంద్ర మోడీ అంటే అమ్మకమని వాస్తవికత కనబడుతుందని ప్రజలు విశ్వసించే విధంగా ఆయన ఉపన్యసించారు.

**ఆరు గ్యారెంటీలు ఏమో గానీ రెండైతే పక్కా వస్తాయి...** రాష్ట్రంలో కోల్పోయిన అధికారం పొందడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక అబద్ధాలతో కూడిన వాగ్ధానాలు, వారెంటీలు, గ్యారెంటీలు ప్రకటిస్తుందని, కాంగ్రెస్ గ్యారెంటీలను ఆయన ఎద్దేవ చేశారు. ఆరు గ్యారెంటీలని చెబుతున్న కాం గ్రెస్ పార్టీ ప్రస్తుతం ఉన్న 24గంటల ఉచిత కరెంట్ బంద్ చేసి, కేవలం మూడు గంటలు ఇచ్చేది గ్యారెంటీగా అమలు పరుస్తుందని, ఒకానొక దశలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడే ఒక సభలో స్పష్టం చేశారని ఆయన తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాల కాలంలో ఐదారుగురు సిఎంలు కొత్త కొత్త వారు వస్తారని ఆయన కాంగ్రెస్ విధానాలను అపహ్యాసం చేశారు. వారెంటీ లేని వందల సంవత్సరాల కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు గ్యారెంటీ ఇచ్చే అర్హత ఎలా ఉంటుందని కెటిఆర్ కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రశ్నించారు. అందుకే ఎవ్వరూ కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతున్నటువంటి బిఆర్ఎస్ పార్టీని వదిలి ఇంకో రాజకీయ పార్టీని ఆలోచించాల్సిన అవసరమే లేదని ఆయన అన్నారు. 70లక్షల మంది రైతులకు 73 కోట్ల రైతు బంధు ఇస్తూ, ఇక్కడ రైతకు అండగా ఉంటున్న ఈ కెసిఆర్ లాంటి రైతు కాదని, ఏ రైతు కూడా వేరే ఆలోచించడం లేదని ఆయన తెలిపారు. 200 రూపాయలు కూడా సరిగ్గా ఇవ్వలేని పెన్షన్‌ను



సిఎం కెసిఆర్ 2వేల రూపాయలు ఇస్తుండగా, 4వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం పట్ల ప్రజలునమ్మరని ఆయన కొట్టిపారేశారు. అలాగే వికలాంగులకు 500 రూపాయల పెన్షన్ గతంలో ఇచ్చేదని, దాన్ని సిఎం కెసిఆర్ 4016 రూపాయలు పెన్షన్ ఇస్తున్నారని, కల్యాణ లక్ష్మి పేరుతో అనేక మంది ఆడబిడ్డలను ఆదుకుంటున్నాడని, కెసిఆర్ కిట్, అలాంటి అనేక సౌకర్యాలు పొందుతున్న ప్రజలు కెసిఆర్ మరిచిపోరని కాంగ్రెస్ ఇప్పటికైనా గుర్తించాలని తెలిపారు. కాంగ్రెస్ ఇష్టానుసారంగా మాట్లాడి ప్రజల్లో అబాసు పాలవుతుందని ఆయన కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. ఒక్క ఒక్క చాన్స్ అని తహ తహ లాడుతున్న కాంగ్రెస్ పార్టీకి 11 చాన్స్‌లు ఇచ్చిన ఏం చేసిందని, ఎలాంటి ఫలితం లేదని ఆయన అన్నారు. ప్రజలు ఇప్పటికైనా విజ్ఞతతో ఆలోచించి మరో రాజకీయ పార్టీ జోలికి పోకుండా, మరో నాయకున్ని ఆలోచించకుండా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించి, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అందరూ కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు బి.వెంకటేష్ నేతకాని, చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత ్వ విప్ బాల్క సుమన్, మరో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ భాను ప్రసాద్ రావు, ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్, ఎల్.రమణ, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, రామగుండం మున్సిపల్ మేయర్‌డాక్టర్ బంగి అనిల్ కుమార్‌తోపాటు టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యతోపాటు అనేక మంది బిఆర్ఎస్, టిబిజికెఎస్ సీనియర్ నాయకులు, కార్పొరటర్లు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేసిన ఏకైక నాయకుడు సిఎం కేసీఆర్

మొదటి పేజీ తురువాయి..

పెద్దపల్లి, ప్రభాతవార్త: స్వాతంత్ర భారతంలో రైతులకు మేలు చేసిన ఏకైక నాయకుడు సిఎం కెసిఆర్ మాత్రమేనని రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలో పర్యటించిన మంత్రి కెటిఆర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58 కింద లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. గృహలక్ష్మి పథకం మొదటి విడతలో పెద్దపల్లి నియోజక వర్గం మొదటి దశలోమంజూరు చేసిన ఇండ్లను, దళిత బంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ, ఆసరా పెన్షన్లు, వివిధ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ అభివృద్ధి శంకుస్థాపన, లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్, పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ 60 సంవత్సరాలు పరిపాలించి, ప్రజలను కరెంట్ కష్టాలు, తాగునీటి కష్టాలు, సాగునీటి కష్టాలతో ఇబ్బందులకు గురి చేసిన నాయకులు మరోసారి తీయని మాటలతో మోసగించాలని ప్రయత్నిస్తున్నారని, వీరి పట్ల చైతన్యవంతమైన పెద్దపల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. పెద్దపల్లి నియోజక వర్గంలో సిఎం కెసిఆర్ తరుపున నాయకుడిగా దాసరి మనోహర్ రెడ్డి ఉన్నారని, కొంత మంది గెలిచిన తరువాత చేరుతామంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వారిని నమ్మవద్దని మంత్రి పేర్కొన్నారు. గతంలో నగర పంచాయతీగా ఉన్న పెద్దపల్లి నేడు జిల్లా కేంద్రంగా ఏర్పడిందని, సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో జిల్లా కలెక్టర్ పాలన సాగిస్తున్నారని, సిఎం కెసిఆర్ నాయకత్వం ఫలితంగా నూతన జిల్లాగా పెద్దపల్లి ఏర్పడిందని అన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్‌లను మున్సిపాలిటీలుగా మార్చుకొని అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్‌లో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో 200 ఉన్న పెన్షన్ నేడు 2016కు చేరిందని, ఆనాడు 29లక్షల మందికి పెన్షన్ అందిస్తే నేడు 46లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఎండా కాలం గ్రామాలకు వెళ్లాలంటే నాయకులు భయపడే వారని, తీవ్ర నీటి ఎద్దడితో గ్రామాలు అలమటించే వారని, నేడు సిఎం కెసిఆర్ నాయకత్వంలో ఇంటింటికి నల్లా పెట్టి మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి ప్రాంతం వ్యవసాయాధారిత ప్రాంతమని, గతంఒల చివరి ఆయకట్టు ప్రాంతాలైన ఓదెల, శ్రీరాంపూర్‌కు సాగునీరు రాలేదని, మన కెసిఆర్ ప్రభుత్వం వరద కాలువకు కాకతీయ కాలువకు లింక్ కాల్వ ఏర్పాటు చేసి ప్రతీ సంవత్సరం రెండు పంటలకు బ్రహ్మాండంగా సమృద్ధిగా సాగు నీరు అందిస్తున్నారని అన్నారు. గతంలో కరెంట్ గోసతో రైతులు అలమటించే వారని, 6గంటల విద్యుత్ రెండు విడతల్లో అందించడం వల్ల పంటలు ఎండిపోయేవని, నేడు సిఎం కెసిఆర్ 24గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో 85వేల 146 మంది రైతులకు 718 కోట్ల 30లక్షల రైతు బంధు సొమ్ము అందించామని అన్నారు. దేశంలో రెండు దఫాలలో 37వేల కోట్ల రైతు రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రిపై విమర్శలు చేయటడం తగదని అన్నారు. దేశం మొత్తం మీద రైతులకు ఉచిత విద్యుత్‌ను లక్షా 40వేల కోట్లతో అందించగలమని సిఎం కెసిఆర్ ప్రతిపాదిస్తే రైతులకు మేలు చేసే సిఎం కెసిఆర్‌ను విమర్శించడం తగదని అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో 48వేల 512 మంది రైతులకు 595 కోట్ల 17లక్షల రుణ మాఫీ చేశామని, 28 కోట్లకు పైగా పంట నష్టపరిహారం అందించామని, గర్భిణులకు 10వేల 52 మందికి కెసిఆర్ కిట్, 1244 మంది గర్భిణులకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ ద్వారా 10వేల 865 మంది ఆడ పిల్లల పెళ్లిళ్లకు 98 కోట్ల 46లక్షల సహాయం అందించామని తెలిపారు. రాబోయే రోజుల్లో పెద్దపల్లిలో తప్పనిసరిగా బస్ డిపో ఏర్పాటు చేస్తామని, కొలనూరు, గర్రెపల్లి నూతన మండలాలు ఏర్పాటు చేస్తామని, పెద్దపల్లి మండలాన్ని అర్బన్, రూరల్‌గా రెండు మండలాలు చేస్తామని, ఉషానపల్లి, శ్రీరాంపూర్, జగ్గాయపల్లి నూతన గ్రామ



పంచాయతీలను ఏర్పాటు చేస్తామని, సిఎం కెసిఆర్ వద్ద స్వయంగా చొరవ తీసుకొని వీటి ఏర్పాటు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, కాకతీయ కాలువకు లింక్ కెనాల్ ఏర్పాటు వల్ల చివరి ఆయకట్టు వరకు సమృద్ధిగా సాగునీరు అందిస్తున్నామని, ఎండాకాంలో కూడా నిండుకుండల్లో చెరువులు ఉంటున్నాయని, సిఎం కెసిఆర్ పరిపాలన దక్షతకు ఇది నిదర్శనమని అన్నారు. శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో కన్వెన్షన్ సెంటర్ ఆడిటోరియం ఏర్పాటు చేయాలని, పెద్దపల్లి యువత కోసం ఇండోర్ స్టేడియం మంజూరు చేయాలని, పెద్దపల్లి పట్టణంలో పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ 75 కోట్లతో పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, నేడు 135 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతకాని, పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఇతర ప్రజాప్రతినిధులు, సిపి రెమా రాజేశ్వరీ, డిసిపి వైభవ్ గైక్వాడ్, సంబంధిత అధికారులున్నారు.

# ఏఎంసీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి గంగుల



మొదటి పేజీ తురువాయి..

కరీంనగర్ గడ్డపై ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఎవరు, వరుసగా 2వ సారి గెలువలేదని, కాఈన మీ ఆశీర్వాదంతో హ్యాట్రిక్ విజయాలను సాధించిన అధృష్ణవంతునన్నారు. మీరు 3 సార్లు గెలిపిస్తే సీఎం కేసీఆర్ మంత్రి పదవిని కట్టబెట్టారన్నారు. నాపై మీరు పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మారుమూల ప్రాంతాల్లో సైతం సిసి, బిటి రోడ్లు నిర్మించానన్నారు. మండుటెండల్లో కాళేశ్వరం జలాలు తీసుకువచ్చి మత్తడి దూకించానన్నారు. ఇప్పుడే తెలంగాణ ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి చేరుకుందన్నారు. పచ్చగా ఉన్న తెలంగాణపై కాంగ్రెస్ బీజేపీలు విషం చిమ్ముతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేవుడు ఉన్న చోట రాక్షసులు ఉన్నట్లు, వీరంతా మోపైంద్రని, వారి మాయ మాటలు నమ్మి అధికారం కట్టబెడితే ఇక్కడి సంపదను మళ్ళీ దోచుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొడ్డ వేణి మధు, గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ప్రాక్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు రాజ శేఖర్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, కరీంనగర్ రూరల్ మండలం అధ్యక్షుడు కాసరపు శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ సాబీర్ పాషా, బిఆర్ఎస్ నాయకులు పిలనఇల మహేష్, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో మహిళ దారుణ హత్య

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ శివారులోని శివాలయంలో ఆదివారం దాదాపు మధ్యాహ్నం సమయంలో మహిళా దారుణ హత్య సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..... హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన గుండారపు ప్రమీల (55) అనే ఓ మహిళ రెండు రోజుల క్రితం తన తల్లిగారి ఊరు శంకరపట్నం మండల పరిధిలోని అర్కండ్ల గ్రామంలో తన తండ్రి ఇజిగిరి కొమురయ్య ఆరోగ్యం బాగోలేదని చూడడానికి వచ్చింది. కాగా ఆదివారం అర్కండ్ల గ్రామం నుంచి తన ఆరోగ్యం మంచిగా లేదని తన తండ్రిని తీసుకుని ఓ గుర్తు తెలియని ఆటోలో శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూర్ గ్రామంలోని ఓ భూత వైద్యుడి దగ్గరికి వచ్చి మళ్ళీ తిరిగి వెళ్ళే సమయంలో మొలంగూర్ క్రాస్ రోడ్ లో ఉన్న ఓ ఆటోలో తాడికల్ గ్రామ శివాలయ దేవాలయానికి వచ్చి తండ్రికి తోడుగా ఉండగానే ఆటోలో హత్యకు గురైనట్లు ఘటన స్థలంలోని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. హత్యకు గురైన మహిళ మెడలో బంగారం తీసుకుని హత్య చేసి ఆటోతో పారిపోయినట్లు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఏఎస్ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి, హోంగార్డ్ రవి సంఘటన స్థలానికి చేరుకుని అక్కడి గ్రామస్తులను, మృతురాలి తండ్రిని వివరాలు అడిగి సేకరించి పంచానామా నిర్వహించారు. కాగా తాడికల్ గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## వేధింపులు భరించలేకనే హత్య

### -ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి

### - కొడుకును చంపిన తండ్రి రిమాండ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:




కొడుకు వేధింపులు భరించలేకనే కొడుకును హత్యచేసినట్లు ఎల్లారెడ్డిపేట సీఐ కె. శశిధర్‌రెడ్డి తెలిపారు. గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామానికి చెందిన కుంట రమేష్‌ను తండ్రి కుంట సాయిలు శనివారం హత్య చేయగా హత్య కేసులో తండ్రిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను సీఐ వెల్లడించారు. హత్యకు గురైన రమేష్ విద్యుత్ శాఖలో పనిచేసి మద్యానికి బానిస కావడంతో ఉద్యోగం నుండి తొలగించినట్లు తెలిపారు. మద్యానికి బానిసయిన రమేష్ విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి, అప్పుడప్పుడు కులవృత్తయిన చేపలు పట్టడానికి వెళ్తూ వచ్చిన డబ్బులతో మద్యం సేవిస్తూ తండ్రి సాయిలు, అంధురాలైన తల్లి మల్లమ్మ, అంగవైకల్యంతో బాధపడుతున్న సోదరుడు సత్యనారాయణను గత కొంత కాలంగా వేధిస్తుండేవాడని సీఐ వెల్లడించారు. చివరికి తల్లితండ్రులకు, సోదరునికి నెలనెల వచ్చే పెన్షన్ డబ్బులు సైతం బలవంతంగా రమేష్ తీసుకునేవాడని పేర్కొన్నారు. కొడుకు వేధింపులు భరించలేక తండ్రి సాయిలు విసిగిపోయి కొడుకు తలపై గొడ్డలితో నరికి హత్య చేసినట్లు తెలిపారు. కొడుకును హత్య చేసిన తండ్రిని స్థానిక బస్టాండ్ సమీపంలో పట్టుకుని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో ఎస్సై మహేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరిన గ్రామపంచాయతీ కార్మికులు..

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు, వారు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకోసం ఆదివారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి, అంకుషాపూర్ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరి వెళ్ళారు. తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా జమ్మికుంట మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ సంఘటితంగా ఛలో కరీంనగర్ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరి వెళ్ళారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు మా పోరాటం ఆగదని ఈ సందర్భంగా కార్మికులు తెలిపారు.

## తైక్వాండో ఛాంపియన్ షిప్-2023 పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో విరూపాక్ష గార్డెన్స్‌లో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో 37వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ స్థాయి క్యోరిగి విభాగంలో, 11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ స్థాయి పుమ్‌సే విభాగంలో, 63వ రాష్ట్రస్థాయిలో నిర్వహించే (క్యోరిగి, పుమ్‌సే) విభాగంలో తైక్వాండో ఛాంపియన్ షిప్-2023 పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ మంచాల కృష్ణ, అధ్యక్షులు కోల గంగారావు, జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. సంతోష్, ఉపాధ్యక్షుడు డా. కొటగిరి భూమేష్, ఐఆర్‌సిఎస్ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, నాయకులు టివి సూర్యం, వల్లేపు మొగిలి, కూతురు రాజేష్, ప్రశాంత్‌రావు, డా. భీమేష్, గంప వేణు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ప్రతి ఒక్కరి బాధ్యత

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడూరుతో పాటు మండల కేంద్రం వ్యాప్తంగా స్వచ్ఛత హి సేవా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కమలాపూర్ మండలంలోని స్థానిక సివిల్ హస్పటల్ నందు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హస్పిటల్ నందు సిబ్బందితో కలిసి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించామని, ఈ కార్యక్రమంలో హస్పిటల్ చుట్టూ పరిశుభ్రపరిచామని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాలు శుభ్రం చేసుకోవాలని అలానే మీతోటి వారికి కూడా వారి చుట్టుపక్కల పరిసరాలను శుభ్రపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా అంటకాలపల్లె ప్రభుత్వ పాఠశాల భవనం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని అంటకాలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం నిరుపయోగంగా, వృధాగా ఉన్న దృశ్యం ప్రభాతవార్త కెమెరాకు ఆదివారం రోజున చిక్కింది. విద్యా ర్థుల లేని కారణంగా గత కొన్ని సంవత్సరాల నుండి ఈ పాఠశాల భవనాన్ని మూసివేశారని, నాటి నుండి నేటి వరకు పాఠశాల భవనం వృధాగా ఉండటం, స్థానికులు వ్యవసాయ అవసరాలకు పనిముట్లను భవన ఆవరణంలో ఉంచిన దృశ్యాలు కనిపించాయి. ఇలా నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలను ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవలని మండల ప్రజలు కోరుతున్నారు. దీనిపై విద్యాశాఖను ప్రభాతవార్త వివరణ కోరగా మండలంలో విద్యార్థులు లేని కారణం చేత ఇలాంటి పాఠశాలలు దాదాపు 8వరకు మూసివేయ బడినాయని తెలిపింది. భవిష్యత్‌లో ప్రభుత్వ ఏవేని అవసరాలకు ఇట్టి భవనాలను వినియోగించుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## డిగ్రీ కళాశాలలో విద్యార్థుల శ్రమదానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవలో భాగంగా ఏక్ తారీకు ఏక్ గంట శ్రమదాన కార్యక్రమం ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. కేజీ టు పీజీ ఆవరణలోని ప్రధాన రహదారిని ఎన్ఎస్ఎస్ వాలంటరీలు చీపురులతో ఊడ్చి శుభ్రం చేశారు. రోడ్డు పక్కన ఉన్న గడ్డిని తొలగించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ధర్మపురి, సీనియర్ అధ్యాపకులు కృష్ణమూర్తి, వాణి, కృష్ణప్రసాద్, విజయలతో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని పంచాయతీతో పాటు పలు గ్రామాలలో స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు.

## స్వచ్ఛత హీ సేవ మనందరి బాధ్యత.. ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ తానయ్య

కరీంనగర్, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత జాతిపిత అక్టోబర్ 2 మహాత్మగాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ మిషన్ తొమ్మిదోవ వార్షికోత్సవం పురస్కరించుకుని ఒకటోవ తేది ఆదివారం కరీంనగర్ పట్టణంలోని ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో (ఈపిఎఫ్‌వో) ప్రాంతీయ పిఎఫ్ కమీషనర్ ఎస్ తానయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ ఘనంగా నిర్వహించారు. రెండు గంటల పాటు ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయ సిబ్బందితో చెత్త రహిత భారతదేశం అన్న నినాదంను ప్రచారం చేస్తూ కార్యాలయం మూడు అంతస్తులలోని పాత రికార్డులను శుభ్రం చేయడం, పాడైపోయిన ఫర్నీచర్‌ను తొలగించడం, గార్డెన్ పరిసరాలను శుభ్రం చేయడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను విరివిరిగా నిర్వహించారు. ఈపిఎఫ్‌వో కార్యాలయంలో రంగులతో ఆఫీస్ గోడలను గార్డెన్ పెన్టింగ్ ఇటుకలను పెయిటింగ్ వేయడం జరిగింది. కార్యాలయంలో ప్రత్యేక చెత్త సేకరించే విభాగాన్ని ఏర్పాటు చేసారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పట్టణ ప్రధాన రోడ్లపై ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు స్వచ్ఛత హీ సేవ ప్రతిజ్ఞ చేసారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ తిరిగి అప్పగింత

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన సముద్రాల కిరణ్ పొగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి ఆదివారం సెల్ ఫోన్‌ను బాధితుడికి ఎస్ఐ సతీష్ అప్పగించారు. సెల్ ఫోన్ పొయిందని బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అతని సెల్ ఫోన్ వివరాలు సీఈఐఆర్ ఫోర్టల్‌లో నమోదు చేసామని ఎస్ఐ తెలిపారు. పోయిన సెల్ ఫోన్‌లో దొరికిన వ్యక్తి సిమ్ వేయగా వెంటనే సీమ్ వివరాలు పెగడపల్లి పోలీస్ స్టేషన్‌కు రావటం జరిగిందన్నారు. వచ్చిన వివరాలతో దొరికిన వ్యక్తి దగ్గరి నుండి మోబైల్ స్వాధీనం చేసుకొని బాధితుడు కిరణ్‌కు తిరిగి పోన్‌ను అప్పగించమన్నారు. ఎవరివైన వారి సెల్ పొగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫోన్ ఐయంఈఐ వివరాలతో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సతీస్ సూచించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మండలంలోని కల్లూర్ నుండి యూసుఫ్‌నగర్ వరకు సీఆర్పీఎఫ్ నిధుల రూ.1400 లక్షలు,కల్లూర్ నుంచి సాతారం వరకు ఎంజీఎన్‌అర్ఈజీస్ నిధులు రూ.70లక్షలు,యూసుఫ్‌నగర్ బీటి రోడ్డుకు రూ.39లక్షలు, ప్రాథమిక అరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి రూ.20లక్షలు నిర్మాణ పనులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అదివారం రోజున శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 65 సంవత్సరాలుగా గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి పనులను సీఎం కేసీఅర్ చేశారన్నారు. గ్రామాలని అభివృద్ధి చేశాను కాబట్టి కోరుట్ల బీఅర్ఎస్ అభ్యర్థిగా నా తనయుడు సంజయ్‌ను మీ ముందుంచను రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బీఅర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, సర్పంచులు వనతడుపుల అంజయ్య,గుగ్గిళ్ళ తుక్కారం గౌడ్,పిడుగు రాధసంధయ్య,ఇప్ప మంగరాజేంధర్,దానవేణి సాయమ్మ మల్లయ్య, ఎంపీటీసీలు చిట్నేని లతరమేష్,గుగ్గిళ్ళ ప్రియాంకసురేష్, గడికొప్పుల మాధురిగోపాల్,పీఎసీఎస్ చైర్మెన్‌లు గడ్డం అదిరెడ్డి, జగన్‌మోహన్‌రావు, సాయిరెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవ ఎక్ తాటిక్ ఎక్ సాత్ కార్యక్రమం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని గుమ్లాపూర్, జోగిన్‌పల్లి అయా గ్రామాల్లో స్వచ్ఛుతా హీ సేవ ఎక్ తాటిక్ ఎక్ సాత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రమదానం చేపట్టి వీధులను శుభ్రం చేశారు. వారు మాట్లాడుతూ సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి అమ్మాయి,దుంపల నర్సరాజ నర్సయ్య, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకుల అరెస్ట్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారము జరిగే మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటన దృష్ట్యా ముందస్తు అఖిలపక్ష నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో జనవేన సదయ్య మాదాసి సతీష్ అంబాల రాజేందర్,చిలువేరు సంపత్,మేడే అశోక్ గౌడ్,అలం దేవేందర్,రామగల సురేష్,తదితరులు ఉన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని సిరికొండ గ్రామంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. స్థానిక ప్రధాన రహదారి ప్రక్కన పరిసరాలను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పసుపు బోర్డు ప్రకటించడం పట్ల హర్ష ం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చెన్నమనేని వికాస్‌రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, ఎద్మల వినోద్‌రెడ్డి, గాంధారి శ్రీనివాస్, బండ అంజయ్య, వెంకటేశ్వర్‌రావు, బద్రి సత్యం, కాసోజి ప్రతాప్, తెద్దు మహేష్, నీలి కన్నయ్య, మల్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మె యధాతథం

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మె నేపథ్యంలో ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు నివాసంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జేఏసీ, సీఐటీయూ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిగాయా. ఈ చర్చల సందర్భంగా మంత్రి వేతనాలకు సంబంధించి ముఖ్యమంత్రి మాట్లాడి పీఆర్సీ ప్రకటించినప్పుడు అంగన్‌వాడీలకు కూడా పెంచుతామని హామి ఇచ్చారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించి జేఏసీ అడుగుతున్నట్లుగా కాకుండా కనీసం స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పినట్లు టీచర్‌కు రెండు లక్షలక్ష, హెల్పర్‌కు ఒక లక్ష ఇవ్వాలని కోరితే మంత్రి హరీష్‌రావు పరిశీలిస్తామన్నారు. అంగన్‌వాడీల మరో ప్రధాన డిమాండ్ అయిన గ్రాటివిటీ సంబంధించిన ఇప్పుడు సాధ్యం కాదని తెలిపారు. జేఏసీ నుండి హాజరైన నాయకత్వం వేతనాలు పెంచడానికి, ఇతర డిమాండ్లు నిర్ధిష్టమైన హామి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు జయలక్ష్మీ, సునీత, కరణకుమారీ, సాయివ్వరి, చందన, విజయలక్ష్మీ, యూసుఫ్, బాలరాజు, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండల సుద్దాల గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని కులస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఎల్లమ్మ ఆలయం అవరణలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా వంగాళ జగదీష్‌గౌడ్, ఉపాధ్యాక్షులు పల్లి శ్రీకాంత్ గౌడ్,కోశాధికారి బుర్ర భూమయ్య గౌడ్‌తోపాటు కార్యవర్గ సభ్యులుగా పల్లి వెంకటేశ్ గౌడ్,బుర్ర రమేష్‌గౌడ్, పల్లి లక్ష్మయ్యగౌడ్, పల్లి రవిగౌడ్, నేరేళ్ల శ్రీనివాస్ గౌడ్, పల్లి రాములుగౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వంగాళ జగదీష్‌గౌడ్ మాట్లాడుతూ తమ సంఘ అభివృద్ధి అహర్నిషలు కృషి చేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్ధుల సమ్మేళనం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ వెంకటేశ్వర అలయం వద్ద అదర్శ విద్యాలయ 1992,93 సంవత్సర 5వ,తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు,ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులను అహ్వానించి పూర్వవిద్యార్థులు సన్మానించారు. పూర్వ విద్యా ర్థులు చిన్ననాటి జ్ఞాప కాలను గుర్తు చేసుకుంటూ మిత్రులు ఆనందంగా గడిపారు. ఈకార్యక్రమంలో రమేష్,దీపక్,ఇమ్రాన్, చైతన్యకృష్ణ,ప్రధీప్.శివ, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త



## స్వచ్ఛతాహి సేవా - ఏ తారీక్ ఏ గంట ఏక్ సాత్

కోరుట్ల, ప్రభాతవార్త



స్వచ్ఛుతాహి సేవా కార్యక్రమంలో అక్టోబర్ 1వ తేది నుండి ఉదయం 10గంటలకు 1గంట పాటూ పరిశుభ్రత కోసం శ్రమదానం చేద్దాం అనే కార్యక్రమంలో ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్ మన పరిసరాలను పరిశుభ్రత ఉంచుకుందాం కార్యక్రమంలో భాగంలో కోరుట్ల చైర్మెన్ అన్నం లావణ్య ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్ గుర్రపు డెక్కతో పాటూ పరిసర ప్రాంతంను, యువత, మహాళలు, ఆఫీస్ సిబ్బందిచే పరిశుభ్రం చేశారు. ఉత్తమ పారిశుద్ధ్య పనులు నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలతో పాటూ బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి.రాజేశ్వర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవజ్యోతి హైస్కూల్ వారి స్వచ్ఛ ప్రచారం

కోరుట్ల, ప్రభాతవార్త




ఏక్ దిన్ ఏక్ గంటా ఏక్ సాథ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు కోరుట్లలోని కల్లూర్‌రోడ్ నవజ్యోతి హైస్కూల్ విద్యార్థులు స్వచ్ఛ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సుకుమారన్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిసరాల పరిశుభత్రపై అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరు స్వచ్ఛత పరిశుభ్రత కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుట్ల రైల్వే స్టేషన్, నగరంలోని పలు ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజాతసుకుమారన్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యాలయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో చదివిన 1992-93సంవత్సరంలో 5వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు అశోక్, కటుకం మహదేవ్, రాజ్యలక్ష్మీలను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు రమేష్, దీపక్, ఇమ్రాన్, చైతన్యకృష్ణ పాల్గొన్నారు.

# ఆశాలకు కరువైన ప్రభుత్వ ఆశీర్వాదాలు

**- అంగన్వాడీలకు అందని ప్రభుత్వ ఆదరణ**

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు బహుజన సమాజ్‌పార్టీ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ నక్క విజయ్‌కుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ సంక్షేమ మంత్రిగా ఉంటు గ్రామాలను సురక్షితంగా కాపాడుతున్న ఆశాలను నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దుతున్న అంగన్వాడీలను పట్టించుకోకుండా ఆశీర్వాదం కావాలని తిరగడం మంత్రి కొప్పులకు సంక్షేమంపై ఎంత అవగాహన ఉందో దీనిని బట్టి తెలుస్తుందని అన్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ, ఆశా వర్కర్లు తమ పనికి తగ్గ కనీస వేతనం ఇవ్వాలని అడిగితే ఇది కేంద్ర ప్రభుత్వంతో ముడిపడిన అంశం అని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం సరైనది కాదని ఇదే కార్మికులు మీకు పాలాభిషేకాలు చేసినప్పుడు గాని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బతుకమ్మలు ఆడినప్పుడు గాని మీకు కేంద్ర ప్రభుత్వం గుర్తు రాలేదా అని ముఖ్యమంత్రిని నిలదీశారు. కార్మికుల పక్షపాతిని అని చెప్పుకునే మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సమ్మె చేస్తున్న ఆశా, అంగన్వాడీ కార్మికులు కనబడటం లేదా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యాక్షుడు బచ్చల స్వామి, ఎండపల్లి మండల అధ్యక్షులు తడగొండ కార్తీక్, ఎండపల్లి మండల కార్యదర్శి శేఖర్, గొల్లపల్లి మండల ప్రధానకార్యదర్శి విల్సన్, రాజారాంపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సాయికుమార్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కండువా కప్పుకున్న కొత్తపేట యువకులు

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన 100 మంది యువత, గ్రామస్తులు ఆదివారం రోజున జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి నియోజకవర్గంలో పార్టీ గెలుపుకోసం తీసుకోవాల్సిన చర్యలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందుండి పోరాడిన వారిలో ఎక్కువ శాతం దళితులే ఉన్నారని, అలాంటి దళితుల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్రం ఏర్పడిన అనంతరం మూడు ఎకరాల భూమిని ఇస్తానని ఇంటికో ఉద్యోగం ఇస్తామని రాష్ట్రానికి ఒక దళితుడినే ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి హామీని విస్మరించారని, మంత్రి కొప్పుల ఈశ్వర్ 2 కోట్లతో అధికార భవనం కట్టుకున్నారు తప్పా నియోజకవర్గంలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇళ్ల కట్టించి ఇవ్వలేదని, ధర్మపురి నియోజకవర్గంలో ఎంతమంది అర్హులైన లబ్దిదారులకు దళితబంధు ఇచ్చారో మంత్రి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని, ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



రమేష్, అసెంబ్లీ అధికార ప్రతినిధి విజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రవణ్, గెల్లు శ్రీను, రమేష్, మహేష్, రవి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ధర్మపురి మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక న్యూ టిటిడి ఆవరణలో ఏర్పాటు చేసిన ఇట్టి వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ ప్రారంభించగా వైద్యులు ఉచితంగా వైద్య సేవలు అందించారు. జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ప్రమోద్, చర్మవ్యాధి నిపుణులు రాజేష్, గైనకాలజిస్ట్ స్వాతి, దంత వైద్య నిపుణురాలు లావణ్యలు వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు అందించారు. అలాగే ఉచితంగా బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. సుమారు 300 మంది రోగులను పరీక్షించి వారికి వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలి

జూలపల్లి,ప్రభాతవార్త :



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత, ఈ మేరకు ఆదివారం రోజున జూలపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఒక గంట శ్రమదానం కార్యక్రమంలో భాగంగా సమస్త పంచాయతీ కార్యదర్శులు ఇచ్చిన లోకేషన్స్‌లలో శ్రమదానం, ప్రతిజ్ఞ, ప్లాస్టిక్ రహిత కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాలను ఎంపీడీవో వేణుగోపాలరావు ఆధ్వర్యంలో అతిథులుగా ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి పాల్గొనడం జరిగింది. ఎంపీవో కిరణ్, వివిధ గ్రామాలలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, సిఏలు, అంగన్వాడీ కార్యకర్తలు హాజరై శ్రమదానం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఆరోగ్యమే మహాభాగ్యములో భాగంగా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 150 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. నిత్య జీవితంలో పాటించాల్సిన నిబంధనలు నిపుణులచే వారికి వివరింప చేశారు. కార్యక్రమంలో మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీరెడ్డి సంతోష్‌రెడ్డి, నిర్వాహకులు చేపూరి కిషన్, బాల్‌రెడ్డి, నరసింహరాజు, పాలోజీ నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, సాయబుగారి దేవదాస్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.




# జగిత్యాల వార్త



## గిరిజన యూనివర్సిటీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేసినఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా భారత దేశ ప్రధాన మంత్రి గిరిజన యూనివర్సిటీని ప్రకటించడంపై ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి నిలేటి ఎల్లయ్యలు హర్షం వ్యక్తం చేశారు. గిరిజన యూనివర్సిటీ లేక గిరిజన విద్యార్థులు విద్యకు దూరం అయ్యారు. అనేక గిరిజన విద్యార్థులు, ఉద్యోగుల పోరాట ఫలితంగా, గిరిజనుల ఆరాధ్యదైవం అయిన సమ్మక్క, సరాలమ్మ పేరుపై యూనివర్సిటీ పాటించడం, వెంటనే 900 కోట్లు నిధులను విడుదల చేస్తాం అని, ప్రకటించడం వల్ల గిరిజన విద్యార్థులు విద్యకు ఎంతో ఉపయోగ పడుతుందని ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎస్‌కెఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం జరిగింది. 25 ఇయర్స్ తర్వాత మిత్రులందరికీ సంతోషంగా పాల్గొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. కాలేజీతో ఉన్న మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. ఆనాటి అధ్యాపకులను గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రిన్సిపల్ అశోక్‌కుమార్ అప్పటి ప్రిన్సిపల్ ఖయ్యుం ,రంగారావు నారాయణ, సురేష్ బాబు, వెంకటేశ్వర్లు, రాజేశ్వర్, శంకరయ్య, రమేశం, మొదలగు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖయ్యుం మాట్లాడుతూ అప్పటి విద్యార్థులు వినయవిధేయతలో అప్పటి విద్యార్థులు వినయ విధేయతలో ఉండి మంచి స్థాయిలో ఉన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు అన్నారు. అధ్యాపకులు అందరూ మాట్లాడుతూ మంచి కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయినపెల్లి ప్రసాదరావు, కొండూరి రజినీకాంత్, శ్రీధర్, శ్రీనివాసరావు, హబీబ్, ప్రభాకర్, రాజేందర్, లతీఫ్, గాదె శ్రీనివాస్, ప్రశాంతి, చంద్రకళ, నరిత నిస్సార్, పన్నీరు నరేంద్ర, వందు, లక్ష్మణ్, చెరుకు జాన్ గంగాధర్ పాల్గొన్నారు.

## రాస్తారోకో నిర్వహించిన అంగన్‌వాడీ సిబ్బంది

మల్యాల, ప్రభాత వార్త:



తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 21 రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ ఆయాలు ఆదివారం రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు వద్ద సిబ్బంది రాస్తారోకో చేపట్టగా ఇందుకు సంఘీభావంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు వారికి మద్దతుగా రాస్తారోకో లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ జిల్లా నాయకురాలు రజితతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి ఆదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్, ఎస్సి సెల్ నాయకులు హరినాథ్, రామాంజనేయులు, ప్రసాద్, వినయ్, రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కారించాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల లింబాద్రి బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఫోన్ ద్వారా ఆదివారం ఆశవర్కర్లతో మాట్లాడి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ పట్టణంలో ఆశ వర్కర్లు గత వారం రోజుల నుండి నిరహార దీక్షలు చేస్తున్న ముఖ్యమంత్రికి, కోరుట్ల నియోజకవర్గ సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు పట్టించుకోకపోవడం విచారకరమని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ 2014 ఎన్నికల్లో అన్ని ప్రభుత్వ రంగ కాంట్రాక్ట్ ఉద్యోగస్థులను పర్మినెంట్ చేస్తామని చెప్పి 9సం.లు గడుస్తున్న ఇప్పటి దాకా చేయకపోవడం సిగ్గుచేటని, వెంటనే పర్మినెంట్ చేయాలని జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని లేని యెడల బిఎస్పి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావులు చొరవ తీసుకుని సిఎం దృష్టికి తీసుకెళ్ళి కుటుంబ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. లేని యెడల వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జి గుజ్జెర ప్రకాష్, అధ్యక్షుడు గోరుమంతుల ప్రభాకర్, బిసి యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు రాంపల్లి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు ఘన సన్మానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ సిద్ధిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివారం నిర్వహించిన 37వ జాతీయ స్థాయి షోటోకాన్ కరాటే టిహెచ్ఆర్‌కప్ 2023 పోటీలలో మెట్‌పల్లి పట్టణానికి చెందినా జెకెఎ షోటోకాన్ కరాటే అసోసియేషన్ 28మంది విద్యార్థులు పథకాలు సాధించారు. ఇట్టి పథకాలు సాధించిన కరాటే విద్యార్థులను మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై శ్యామ్‌రాజ్ కార్యాలయంలో ఎస్సై చేతుల మీదుగా గెలుపొందిన ప్రశంసా పత్రాలు, పథకాలు ఆదివారం అందజేశారు. అనంతరం మెట్‌పల్లి ఎస్సైని జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు ప్రధాన శిక్షకులు ప్రవీణ్‌కుమార్, వంశీనాయుడు, పవన్‌కళ్యాణ్, నవీన్‌లు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సై శ్యామ్‌రాజ్ కరాటే మాస్టర్లను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఎస్సై శ్యామ్‌రాజ్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్‌కుమార్, మండల ప్రధాన శిక్షకులు మాస్టర్ వంశీ నాయుడు, కరాటే మాస్టర్లు నవీన్, పవన్ కళ్యాణ్, శివ, రమణ, ప్రవీణ్, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



ప్రధాని మోడీ ఆదేశాలతో స్వచ్ఛత హి సేవా ఏక్ తారీఖ్ ఏక్ గంట ఎక్సాత్ కార్యక్రమంను మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో స్కూల్‌లలో, జ్ఞానోదయ పిజి అండ్ డిగ్రీ కళాశాలలో, బస్టాండ్‌లలో పరిశుభ్రత కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 10గం.లకు పదవ వార్డులోని మెట్‌పల్లి బస్ స్టేషన్‌లో, కళాశాలలో విద్యార్థులచే పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించి బస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, మేనేజర్ వెంకట లక్ష్మి, ఆర్వో ఉమా, ఏఈ అరుణ్ కుమార్, కళాశాల కరస్పాం డెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రాజు, ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, విష్ణు, ముజీబ్, డిపో మేనేజర్ వేదావతి, సిఓలు గంగారాణి, అసిస్టెంట్ రాజేందర్, సంతోష్‌రాపే పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలి, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేయడం ద్వారా విద్యార్థులు ఉపవాసం ఉండవలసి వస్తుందని, వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కారించి పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. సిఎం కెసిఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నాడని కార్మికులు సమ్మె చేస్తుంటే పట్టించుకోవడం లేదన్నారు. సిఎం కెసిఆర్ కార్మికుల సమస్యలు పరిష్కారించని పక్షంలో నియోజకవర్గంలో మూడు రంగాలకు చెందిన ఉద్యోగులను కలుపుకుని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఇంటిని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, కొమొరెడ్డి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, అందె మారుతి బాపూజీ, ఎంపిటిసి సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం దేశానికే వెన్నుముక

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం దేశానికే వెన్నుముక అని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రంలోని కెఎంఆర్ గార్డెన్స్‌లో గృహలక్ష్మి ప్రొసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌లు ఆదివారం పంపిణీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో తెలంగాణ దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే గొప్ప స్థానంలో ఉందని విద్య, వైద్య, ఉపాధి రంగంలో మెరుగైన స్థానాన్ని సంపాదించుకుని కార్పోరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా నేడు గవర్నమెంట్ హాస్పిటల్స్ నడపబడు తున్నాయని గొప్ప పథకాలకు ఆవిష్కరణగా నేడు తెలంగాణ రాష్ట్రం పేరు గాంచిందని తెలిపారు. కెసిఆర్ విధివిధానాలతో తెలంగాణ ముందం జలో నడుస్తుందని ఐటి రంగంలో దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రం ఉందని రాబోయే ఎన్నికల్లో కెసిఆర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్, ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, మల్లాపూర్ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు తోట శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## టిఆర్ఎస్‌ను వీడనున్న ముప్పిరితోట మాజీ ఉపసర్పంచ్ ముత్యం లచ్చయ్య ముదిరాజ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎలిగేడు మండలం ముప్పిరితోట మాజీ ఉపసర్పంచ్ ముత్యం లచ్చయ్య టిఆర్ఎస్ పార్టీని మారే ఆలోచనలో ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం టిఆర్ఎస్ పార్టీలో క్రియేషీలకంగా పనిచేస్తున్న ఎలిగేడు మండల టిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యక్రమాలు చెప్పకపోవడం సమాచారం కోసం ఫోన్లు చేస్తే స్పందించకపోవడంతో విలువ లేని చోట పనిచేయడం ఇష్టం లేక తన అనుచరులతో మాట్లాడి తొందర్లో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిసింది.ఇప్పటికే రాజకీయ పార్టీల నాయకులు మా పార్టీలో చేరాలని తమ అనుచరుల ద్వారా సమాచారం ఇస్తున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి.

## ఆత్మకూర్‌లో షార్ట్ ఫిలింను ప్రారంభించిన సర్పంచ్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో నేటి యువత అన్ని రంగాల్లో మన ఆత్మకూర్ గ్రామంలో చౌట్‌పల్లి మున్నాభాయ్ ఆత్మకూర్ దర్శకుడి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, ఉపసర్పంచ్ నేరేళ్ళ శ్రీధర్, కెమెరామెన్ అజర్, ఆర్టిస్టులు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో షార్ట్ ఫిలిమ్‌ను ఆదివారం ప్రారంభించారు. ఇట్టి షార్ట్ ఫిలిం స్నేహ బంధం గురించి కులమతాలు అనేవి శాశ్వతం కాదు మనుషులంతా ఒక్కటే అనేది ఈ సినిమా ఉండబోతుంది అని దర్శకుడు చౌట్‌పల్లి మున్నాభాయ్ తెలియజేశారు.

## ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ మెట్‌పల్లి మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం సమావేశం జరిగింది. కాగా ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 3న ఇందూరుకు వస్తున్న తరుణంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లి బహిరంగ సభను విజయవంతం చేయాలని మండలాధ్యక్షుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ సదాశివ్, జంగిటి శ్రీధర్, గంగాధర్, ఆకుల శ్రీనివాస్, పులి సంజీవ్, మల్లేష్, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, బూత్‌అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ ఫెస్టివల్ ప్రోగ్రాం...

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 01, (ప్రభాతవార్త) :



సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో జరిగిన యూత్ ఫెస్టివల్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థి, విద్యార్థినీలు ఆటపాటలతో అందరిని అలరించారు. వికాస్ డిగ్రీ అండ్ పిజి కళాశాలకు చెందిన విద్యార్థులు నృత్యాలు, పాటలతో అదరగొట్టారు. ఈ కార్యక్రమంలో వికాస్ డిగ్రీ అండ్ పిజి కళాశాల ప్రిన్సిపాల్ దిడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లొంకకేసారం లో స్వచ్ఛ హి సేవ పురస్కరించుకొని శ్రమదానం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం లొంకకేసారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎండి.మంజూర్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు మరియు సిబ్బంది, గ్రామస్తులతో కలిసి శ్రమదానం నిర్వహించారు.పెద్దపల్లి స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ హి సేవ లో శ్రమదానం కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని గ్రామంలోని చుట్టు ప్రక్కల పరిసరాల్లో పిచ్చి మొక్కలను,చెత్త చెదారం ను తొలగించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓదెలు,సెక్రెటరి అమల,వార్డు సభ్యులు,ఆశా వర్కర్ లు,సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పలు పార్టీల నాయకుల ముందస్తు అరెస్టు.... విడుదల

ఓదెల, (ప్రభాత వార్త):




పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు విచ్చేస్తున్న రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపి, సిపిఐ నాయకులను ఎస్ఐ ఎన్. శ్రీధర్ ముందస్తుగా అరెస్టు చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్లు ఆళ్ళ సుమన్ రెడ్డి, మండల నాయకులు గోశిక రాజేశం, సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామి, బిజెపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి, బిజెపి పార్టీ మండల కార్యదర్శి తీర్థాల కుమారస్వామి, బిజెపి నాయకులు కొంగరి అనిల్, దేవుని తిరుపతి రెడ్డి లను అరెస్టు చేశారు. వీరిని సొంతపూచికత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రియాజ్, పోలీస్ సిబ్బంది రాజేందర్ లు ఉన్నారు.

## స్వచ్ఛత గ్రామాలుగా ఉండాలని పలు గ్రామాలలో ప్రతిజ్ఞ

ఓదెల, (ప్రభాత వార్త):



ఓదెల మండలంలోని గుండ్లపల్లి, కనగర్తి, ఓదెల గ్రామాలలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన శ్రమదానం కార్యక్రమంలో ఎంపిడివో జి. సత్తయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ.... ప్లాస్టిక్ వాడకం బహిష్కరించి స్టీల్ బాటిల్స్, గ్లాసులు అన్ని గ్రామాలలో వాడాలని తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని, గ్రామాలు స్వచ్ఛత హీ సేవా గ్రామాలుగా తీర్చిదిద్దాలని గ్రామాలలో వారందరితోటి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో వాజీద్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, వివిధ గ్రామాల సర్పంచులు పులుగు తిరుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎంపిటిసి ఆరెల్లి సరోజన, మొండయ్య, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, పందెన నర్సింగ్, గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, పలు గ్రామాల కార్యదర్శులు ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాగంపేట ప్రజా సమస్యలను ప్రస్తావించిన ఎంపిటిసి కృష్ణారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేటలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం అనంతరం ఏర్పాటు చేసిన సభలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పలు ప్రజ సమస్యలు ప్రస్తావించి పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌నుకోరారు. ఈ మేరకు పందివాగుపై హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయాలని, డి 83/ఎ ఉప కాలువ తూము మెయిన్ కెనాల్ నుండి ఏర్పాటు చేయాలని అన్నారు. రాగంపేట రైతుల పట్టా భూములు ధరణిలో నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్పందించి హై లెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని, తూము కోసం ప్రతిపాదనలు పంపాలని ఎస్ఆర్ఎస్పి అధికారులను ఆదేశిస్తామని ప్రకటించారు.

## ఛలో హైదరాబాద్ వైశ్య గర్జన కు బయలుదేరిన ఓదెల ఆర్యవైశ్యులు

ఓదెల, (ప్రభాత వార్త):



హైదరాబాద్‌లో నిర్వహించే వైశ్య గర్జనకు ఓదెల మండల ఆర్యవైశ్యులు ఆదివారం బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హైదరాబాద్ లో సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే ఆర్యవైశ్యుల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయడం గురించి, మా యొక్క హక్కుల సాధనకై నిర్వహించే వైశ్య గర్జనను విజయవంతం చేస్తామని వారన్నారు. ఓదెల మండల ఆర్యవైశ్యుల అధ్యక్షులు శేషు మూర్తి, ఆర్యవైశ్య యూత్ మండల అధ్యక్షుడు పుల్లూరి పృథ్వీరాజ్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరి శ్రీనివాస్, కోశాధికారి వెంకటేశ్వర్లు, సలహాదారులు గరెపల్లి కిషన్, నాంసంపల్లి వార్డు మెంబర్ గంగిశెట్టి ప్రభాకర్, జిల్లా మెంబర్ ఆకుల సంపత్, యూత్ మండల వైస్ ప్రెసిడెంట్ కండెం మణితేజ, కార్యవర్గ సభ్యులు శ్రీధర్, ముత్యాల శ్రీను, పుల్లూరి వెంకటేశ్వర్లు, యూత్ గౌరవ అధ్యక్షులు పుల్లూరి రాజ్ కుమార్, పుల్లూరి ప్రసాద్, పుల్లూరి కిషోర్ సాయి, పుల్లూరి కౌశిక్, గరెపల్లి సాయి, వేణు, పుల్లూరి శివ కుమార్, కొనిశెట్టి రమేష్, ఆకినపల్లి శ్రీనివాస్ తదితరులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## బెటాలియంలో పాత సామాను వేలం

సిరిసిల్ల టౌన్, (ప్రభాతవార్త) :

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియంలో ఈ నెల 10న యూనిఫాం క్లాత్,పాత సామాను వేలం పాటు వేయడం జరుగుతుందని బెటాలియం కమాండెంట్ శ్రీనివాస్ రావు ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ పాత టైర్లు, బ్యాటరీస్, యూనిఫాం క్లాత్, టెంట్లు, ఫిల్టర్స్, ఐరన్, వస్తువులు,ప్లాస్టిక్ వస్తువులను వేలం వేయడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 10న సర్దాపూర్‌లో ఉదయం 10 గంటలకు బెటాలియం హెడ్ క్వార్టర్స్‌లో వేలం వేయనున్నట్లు జరుగుతుందని అన్నారు. ఆసక్తి కొనుగోలుదారులు వారి యొక్క ఆధార్ కార్డు, ప్రభుత్వ గుర్తింపు, కార్డుతో హాజరు కావాలని అన్నారు. వేలంలో పాల్గొనే వారు వెయ్యి రుపాయలు డిపాజిట్ చేయవలసి ఉంటుందని అన్నారు. వేలంలో పాల్గొనే వారు ఇతర వివరాల కోసం పోన్ నెంబర్ 8712657570,8712597278, సంప్రదించాలని అన్నారు.

## ఎస్‌బిఐ అధ్వర్యంలో స్వచ్ఛంజలి స్వచ్ఛ భారత్

సిరిసిల్ల టౌన్, (ప్రభాతవార్త) :



సిరిసిల్ల పట్టణంలో ఎస్‌బిఐ అధ్వర్యంలో స్వచ్ఛ భారత్ ను నిర్వహించడం జరుగిందని బ్యాంక్ మేనేజర్ వీరంజనేయులు, అన్నారు. ఆదివారం ఎస్‌బిఐ అధ్వర్యంలో మోది పిలుపు మేరకు స్వచ్ఛంజలి స్వచ్ఛ భారత్‌లో పట్టణంలోని గాంధిచౌక్‌లో వీపురి పటుకొని బ్యాంక్ అధికారులు ఊడ్చి స్వచ్ఛ భారత్ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ రాజేందర్, ప్రసాద్, గోలి శ్రీనివాస్, గోపి, రహమాన్,అమీర్ ఖాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి అధ్వర్యంలో స్వచ్ఛ భారత్

సిరిసిల్ల టౌన్, (ప్రభాతవార్త) :

బిజెపి అధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్‌లో ప్రధాని మోది పిలుపు మేరకు స్వచ్ఛంజలి స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం



జరిగిందని పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పాతబస్టాండ్‌ను ఉడ్చి శుభ్రం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన గోపి, ఆదేపు రవీందర్, గాజుల వేణు, సంచు ప్రకాష్, సదానందం, విజయ్, వేణు, శ్రీనివాస్, పోతు శ్రీనివాస్, మురళి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పురగిరి క్షత్రియ యువజన విభాగం అధ్యక్షునిగా రాజేందర్

మల్యాల, (ప్రభాత వార్త):

పురగిరి క్షత్రియ యువజన విభాగం మల్యాల పట్టణ అధ్యక్షునిగా పోతరాజు రాజేందర్ ఎన్నికయ్యారు. ఆదివారం పురగిరి క్షత్రియ నూతన కార్యవర్గాన్ని యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నల్లపు మల్లేశం, మల్యాల ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పోతరాజు శ్రీధర్ సమక్షంలో నియామకం చేశారు. ఈ మేరకు అధ్యక్షునిగా పోతురాజు రాజేందర్, ఉపాధ్యక్షునిగా చిరుత వినిత్, ప్రధాన కార్యదర్శిగా ప్రతిపాక హరీష్, బోడకుంటి శ్రీకాంత్, కోశాధికారిగా మీస రమేష్, సలహాదారులుగా నల్లపు రాకేష్ ఎన్నికయ్యారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే ఆలయాలకు మహర్దశ

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణలో ఆలయాలకు మహర్దశ రావడం జరిగిందని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 6వ వార్డులో ఎస్‌డిఎఫ్ నిధులు 20 లక్షలతో నవదుర్గా పీఠ క్షేత్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం నవదుర్గా సేవా సమితి కరపత్రాన్ని ఆవిష్కరించారు ఎమ్మెల్యే.మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అధికారంలోనే వొచ్చిన తర్వాత గుళ్లు,గోపురాలకు మహర్దశ రావడం జరిగిందన్నారు.వేలకోట్లతో మన యాదాద్రిని అభివృద్ధి చేసుకోవడంతో తెలంగాణకు ఆధ్యాత్మిక వైభవం రావడం జరిగిందన్నారు. కొండగట్టు, వేములవాడ, ధర్మపురి, భద్రాచలం ఇలా తెలంగాణ యావత్తు ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో అన్ని ఆలయాలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.రైతు సంతోషంగా ఉంటేనే సబ్బండ వర్గాలు సంతోషంగా ఉంటారని,నేడు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కరువులో గోదారి జలాలు పారించడం జరుగుతుందన్నారు. సిఎం కెసిఆర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ దేశంలోనే నెం.1గా నిలిచిందన్నారు. జగిత్యాల పట్టణం గతానికి ఇప్పుడు ఉన్న అభివృద్ధికి ప్రజలు తేడా గమనించాలని కోరారు. అమ్మవారి కృపతో ప్రజలు బాగుండాలని ప్రత్యేక పూజలు చేశారు ఎమ్మెల్యే. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,నవదుర్గా సేవా సమితి సభ్యులు, పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌ను పివి జిల్లాగా ఏర్పాటు చేయాలి

- సాధన కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మాణం
- అధికార పార్టీకి పీఠాముడి
- హుస్నాబాద్, హుజురాబాద్‌లను కలిపి హుజురాబాద్‌ను పివి జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్
- బోయినపల్లి వినోద్‌కుమార్, పాడి కౌశిక్‌రెడ్డిలే పూర్తి బాధ్యత వహించాలి
- తొమ్మిది మండలాల జెఎసిలకు పూర్తి బాధ్యతలు






**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఆనాడు 2016లో ప్రజా పరిపాలన సౌలభ్యం కోసం కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని హుజురాబాద్ కేంద్రంగా జగమెరిగిన బ్రాహ్మణుడు.. బహుబాషా కొవిదుడు.. ప్రపంచానికి పరిచయమున్న వ్యక్తి, తెలంగాణ ముద్దు బిడ్డ, దివంగత మాజీ ప్రధాని పివి నర్సింహరావు పేరున హుజురాబాద్ పాత తాలూకాను పివి జిల్లాగా ప్రకటించాలని, ఏడేళ్ల కిందట ఎన్నో ఉద్యమాలు, ఎన్నో పోరాటాలు మేదావులు, ఉద్యోగులు, జెఎసి ప్రజాసంఘాలు గొంతెత్తి అరిచిన ఆ రోజుల్లో వడ్డించే వాళ్లంతా మనవాళ్లే.. పేరుకే మనవాళ్లు..? హుజురాబాద్‌ను జిల్లాగా చేయాలనే సంకల్పబలం ఆనాటి ఆ ముగ్గురు నాయకుల్లో లేదు. దానికి పూర్తి బాధ్యత వారిదే.. ఈ రోజు మెడకు పడ్డ పాము ఇక కరవక మానదు.. రెండు నియోజకవర్గాల పరిధిలో తొమ్మిది మండలాల సబ్బండ వర్గాల ప్రజల మనోభావాలను గుర్తించి, ఇప్పుడైన ఎన్నికల ముందే పివి జిల్లాగా ఏర్పాటును డిమాండ్ చేస్తూ ఆదివారం సాయంత్రం హుజురాబాద్‌లో నిర్వహించిన జెఎసి రౌండ్ టేబుల్ సమావేశంలో కమిటీ నేతలు ఏకగ్రీవ తీర్మాణం చేసారు. కొన్నేళ్ల కిందట మరుగున పడిపోయిన పివి జిల్లా ఏర్పాటు డిమాండ్‌ను రెండు నియోజకవర్గాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా కొద్దిరోజుల్లో జరగబోయే ఎన్నికల ముందు ఈ డిమాండ్‌ను తీసుకురావడం అధికార పార్టీ నేతలకు పీఠాముడిగా మారిందన్న చర్చ, రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతుంది. హుజురాబాద్‌ను జిల్లాగా చేయడానికి ఇప్పుడు రాష్ట్రంలో 33జిల్లాలకు ఉన్న అర్హతల కంటే హుజురాబాద్‌కు ఇంకా ఎక్కువ అర్హతలు ఉన్నాయని, రాజకీయంగా తెలంగాణ బిడ్డ, ఢిల్లీ గడ్డపై పరిపాలన చేస్తే, పుట్టిపెరిగిన గల్లీ గడ్డపై ఆయన పేరున జిల్లా ఏర్పాటు చేస్తే ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని జెఎసి తన సమావేశంలో తీర్మాణించినట్లు తెలిసింది. ఆనాడు హుజురాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి ఆయిన ఈటల రాజేందర్, అప్పటి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌లకు ఆనాడు ముఖ్యమంత్రి కేసిఆర్ వద్ద ప్రగతి భవన్‌లో నిలదీసి కొట్లాడే శక్తి సామార్ధ్యాలు ఉండే, మన నేతలకు వారి మదిలో ఈ ప్రాంత ప్రజలకు ఈ గొప్ప అవకాశం ఏర్పాటు చేస్తే, ఎవరికి వారే ఈ క్రిడబులిటీ ఆయనకు పోతుందో.. ఈయనకు పోతుందో.. అన్న లోపోబూయిష్టమైన ఆలోచన విధానాలతో ఎకదాటిగా కొనసాగిస్తున్న రిలే నిరహర దీక్షలపై ఒక్కసారిగా నమ్ముకున్న నేతలు నీళ్లు చల్లారని, ఈ ప్రాంత ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా.. దేశ ప్రధాన మంత్రిగా ఎన్నో పదవులను చేపట్టి ప్రపంచానికి హుజురాబాద్‌ను పరిచయం చేసిన మహనీయుడు పివి జిల్లాగా హుజురాబాద్‌ను చేసేదాక తగ్గేదేలే.. అంటున్న జెఎసి వర్గాలు హుజురాబాద్‌ను జిల్లాగా మార్చే సత్త, సామార్థ్యాలు, హుజురాబాద్ ప్రజల మీద ప్రేమ అంతకు మించి పివి నర్సింహరావు దివంగత నేతపై ఉన్న గౌరవంతో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్‌లకు తొమ్మిది మండలాల ప్రజలు ఈ ముగ్గురి మెడలకు చుట్టుకున్న పరమశివుని నాగపాము అభరణాలుగా భావించాలి. హుజురాబాద్ జిల్లాగా ఏర్పాటయితే హుస్నాబాద్, హుజురాబాద్ ప్రాంతాలు తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా అభివృద్ధిలో ముందుకు నడుస్తాయని ఈ విషయాన్ని రాజకీయ పార్టీల నేతలు పంతాలకు.. పట్టింపులకు పోకుండా రెండు నియోజకవర్గాల ప్రజల మనోభావాలను గౌరవించి జెఎసి ప్రజా సంఘాల పోరటాలను మన్నించి శ్రీకారం చుట్టాలని రౌండ్ టేబుల్ సమావేశంలో జెఎసి తీర్మాణం చేసినట్లు తెలిసింది.

**జిల్లా ఏర్పాటు చేస్తే.. రెండు నియోజకవర్గాల ప్రజలు వెన్నుదన్నుగా నిలుస్తాం..**

ఆనాడు 1962 నుండి ప్రత్యేక తెలంగాణ కోసం ఎన్నో పోరటాలు జరిగాయి. ఆ తదుపరి 2001లో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సారధ్యంలో తెలంగాణ సాధన పోరాటంలో పాల్గొనని వారు అంటూ ఉండరు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు కొనసాగుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్, ఆనాడు ఢిల్లీలో ఆరు మాసాలు మకాం వేసి 33 రాజకీయ పార్టీలతో తెలంగాణ ఏర్పాటుకు మద్దతుగా సంతకాలు సేకరించి, 2014లో నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సాధించిన నేతలు పరిపాలన సౌలభ్యం కోసం ఆయా ప్రాంతాల ప్రజల డిమాండ్‌లకు తలవంచి నేడు 33 జిల్లాలు ఏర్పాటు చేసారు. 34వ జిల్లాగా హుజురాబాద్‌ను పివి జిల్లాగా ఏర్పాటు చేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండదండగా హుజురాబాద్, హుస్నాబాద్ ప్రాంతాల ప్రజలు వెన్నుదన్నుగా నిలుస్తారని మేధావి వర్గాలు, విశ్లేషకులు పాలక ప్రభుత్వాలకు భరోసా ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ కొత్త ప్రజా సంక్షేమ కార్యక్రమం తీసుకువచ్చిన అది హుజురాబాద్ నుండే ప్రారంభిస్తారు. అది రైతుబంధు గానీ.. రైతుభీమా గానీ.. దళితబంధు గానీ, ఎదైనా పథకాలకు ఆది పునాది హుజురాబాదే.. అలాంటప్పుడు హుజురాబాద్ నియోజకవర్గంపై ఈ ప్రాంత నాయకులకు ప్రేమలేదా..? పాలక ప్రభుత్వంపై పట్టులేదా..? ఉంటే నిరుపించుకోవల్సిన సమయం ఇదే.. మీ గెలుపు బాధ్యత మాదే.. మీకు అండదండ మేమే.. మా ప్రాంత ప్రజలకు కావల్సింది. హుజురాబాద్‌ను పివి నర్సింహరావు జిల్లాగా ఏర్పాటు చేయడమే.. అంటూ నేతలు సుదీర్ఘంగా ఆరు గంటల పాటు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెఎసి నేతలు ఆవునూరి సమ్మయ్య, పలకల ఈశ్వర్‌రెడ్డి, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, జనార్ధన్, వెంకట ప్రసాద్, సదానందం, పాక సతీష్‌లతో పాటు వంద మందికి పైగా జెఎసి రౌండ్ టేబుల్ సమావేశం పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారంటూ కలెక్టర్‌కు ఫిర్యాధు చేసిన గిర్దావార్-I


- తన విధులను ఆటంకపరిచిన వ్యక్తిపై కేసు పెట్టిన పాపానికి కౌంటర్



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** అక్రమ మట్టి తరలింపు అడ్డుకున్న పాపానికి చిగురుమామిడి మండల తహశీల్దార్ కార్యాలయంలో గిర్దావార్-1 పనిచేస్తున్న పూదరి రాజుపై కక్ష పెంచుకున్న కోహెడ మండలానికి చెందిన రాగుల తిరుపతి మండల తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి విధులను ఆటంక పరిచి, చంపుతానని బెదిరించిన విషయంపై భయపడిన పూదరి రాజు అదే రోజు చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టిన విషయం తెలిసిందే. అయితే గిర్దావార్ పెట్టిన కేసు ఎఫ్ఐఆర్ అయిన వెంటనే తనపై అదే కోహెడ మండలానికి చెందిన రాగుల తిరుపతి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కౌంటర్ కేసు నమోదు చేయగా ఇట్టి విషయాన్ని శనివారం రోజున ట్రెసా యూనియన్ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకువెళ్ళి ఇలాంటి ఘటనలు ప్రభుత్వ కార్యాలయాల్లో పునరావృత్తం కాకుండా చూడాలని తెలపగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గారు వెంటనే పోలీస్ కమిషనర్‌తో మాట్లాడి ఇట్టి విషయమై బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని సీపీ గారికి కలెక్టర్ తెలిపినట్లు పూదరి రాజు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ట్రెసా నాయకులు, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ విధి నిర్వహణలో ఉండగా తనను చంపుతానని బెదిరించి, విధులను సైతం ఆటంకపరిచిన వ్యక్తిపై పోలీస్ కేసు పెట్టిన వెంటనే తిరిగి తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కౌంటర్ కేసు పెట్టడం బాధాకరమని పూదరి రాజు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నాడు. రెవెన్యూ ఉద్యోగి, గిర్దావార్ పూదరి రాజుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అవడంతో మండలంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది.

# మార్పు కోరుకుంటున్న మంథని ప్రజలు

- ఈ సారి బిజెపి జెండా ఎగరడం ఖాయం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి - బిజెపిలో 100 మంది చేరిక



**ముత్తారం, ప్రభాతవార్త:** మంథని నియోజక వర్గంలో దశాబ్దాలుగా కాంగ్రెస్ పాలనతో ప్రజలు పూర్తిగా విసుగు చెందారని, అభివృద్ధికి నోచుకోని మంథని నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే పార్టీ కోసం మార్పును కోరుకుంటున్నారని, ఈసారి మంథనిలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ముత్తారం మండలం కాసర్ల గడ్డ బిసి క్వార్టర్స్‌కు చెందిన సుమారు వంద మంది గ్రామస్తులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అవినీతి, కాంగ్రెస్ అసమర్ధతతను చైతన్యవంతులైన మంథని నియోజక వర్గ ప్రజలు నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అభివృద్ధి చేసామని చెప్పుకునే నాయకులు ముత్తారం రోడ్డు పరిస్థితి చూస్తే చాలు ఎంత అభివృద్ధి చేశారో అర్ధమవుతుందని అన్నారు. మీ అభివృద్ధి ఏంటో ఈ ప్రాంత నుంచి ఇసుక తరలించుకుపోతూ ఈ ప్రాంతానికి మీరు చేసిన అన్యాయం ఎంటో ప్రజలకు అర్ధమయ్యిందని అన్నారు. గృహలక్ష్మి, దళిత బంధు పథకాలు పేదల కోసమా లేక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కోసమా అని ఆయన ప్రశ్నించారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లలో ఆ పార్టీ నాయకుల ద్వారా అంతా అవినీతి జరిగిందని, అయినప్పటికీ అప్పటి ఎమ్మెల్యే ఎందుకు వాళ్ల నాయకులను నిలదీయలేదని అన్నారు. పేదలకు న్యాయం జరిగేది కేవలం బిజెపి పార్టీతోనేనని, రానున్న రోజుల్లో బిజెపి తెలంగాణలో, మంథనిలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బిజెపి గెలుపనకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతి కుమార్, మండల అధ్యక్షులు పెయ్యాల కుమార్, ఇన్‌ఛార్జి సీనియర్ నాయకులు అమ్ము శ్రీనివాస్, కెక్కర్ల మహేష్, దేవనూరి కొమురమ్మ, అలువోజు మహేందర్, కాశివొజ్జుల మల్లయ్య, కోరబోయిన మల్లికార్జున్ తదితరులున్నారు.

# స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

**- స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు**

**- జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు**





**కరీంనగర్ ప్రభాతవార్త:** స్వచ్ఛతా మనందరి బాధ్యత అని, ఇది నిరంతరం కొనసాగాలని, పరిసరాలు బాగుండేలా ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో జిల్లాలోని వివిధ బ్యాంకులు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్డిఎం మాట్లాడుతూ.. స్వచ్ఛత మనందరి బాధ్యత అని, నిరంతరం కొనసాగాలన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ఆదివారం కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, హుజూరాబాద్, జమ్మికుంట, చిగురు మామిడి, సుందరగిరి గ్రామాల్లో ఎస్బిఐ, యుబిఐ, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంకులు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొని కరీంనగర్ కలెక్టరేట్‌లో, వివిధ ప్రాంతాలలో ప్రజోపయోగమైన ప్రదేశాలలో పిచ్చి మొక్కలను, చెత్తాచెదారం తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఏజిఎం రవి శేఖర్, నాబార్డ్ ఏజిఎం ప్రకాష్, వివిధ శాఖల బ్రాంచ్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టం కోసం పోరాడుతాం

**- బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** దేశంలో వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం సమగ్రమైనన చట్టం అమలుకోసం పోరాటాలు ఉదృతం చేస్తామని బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్‌కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంల్లో పాల్గొని మాట్లాడుతూ.. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యవసాయ కార్మికులకు పాలకుల నుండి అందవల్సిన సంక్షేమ పథకాలు సరిగ్గా అందడం లేదని, వీరు అన్ని రంగాల్లో అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమను నమ్ముకొని జీవనం కొనసాగించే వ్యవసాయ కూలీల శ్రమకు తగిన ఫలితం లేక శ్రమ దోపిడీకి గురవుతున్నారని, శ్రమకు తగిన ఫలితం కోసం, ప్రాథమిక హక్కుల సాధన కోసం, పని గ్యారెంటీ కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం, కూలీల సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో వ్యవసాయ కూలీలను సంఘంలో సభ్యులుగా చేర్పించి వారికి రాజకీయ చైతన్యం కలిగించి క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహిస్తామని, అందుకోసం గ్రామీణ వ్యవసాయ కూలీలు సిద్ధంగా ఉండాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు.

# ఎస్‌విజెసి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** ఎస్‌విజెసి కళాశాలలో విద్యార్థులు ఫ్రెషర్స్ డేను శనివారం కనుల విందుగా ఆనందోత్సాహాలతో మేనేజ్మెంట్, ఉపాధ్యాయుల మధ్యలో రంగు రంగుల నూతన వస్త్రాలతో వివిధ ఆటపాటలతో మైమరిచే విధంగా ఈ సంవత్సరం విద్యకు స్వాగతం పలుకుతూ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సీనియర్ ఇంటర్ విద్యార్థులు తమ యొక్క అనుభవాలను జూనియర్ ఇంటర్ విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారత సంస్కృతి, నాగరికత చాటి చెప్పే విధంగా నృత్య ప్రదర్శనలు, నాటికలతో అలరించి అందరినీ ఆనందోత్సాహాలతో నింపి, తమ నైపుణ్యాన్ని చాటిచెప్పటమే కాకుండా వారి యొక్క విద్య భవిష్యత్తు ఎలా ఉండబోతుందో ప్రతి విద్యార్థిని పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నృత్యాలు, నాటకలే కాకుండా ఆడపిల్ల భవిష్యత్తులో ఏ విధంగా సమాజంలో ఎదుర్కోవాలి అనే దానిపై కరాటే అనే ప్రదర్శనతో అందరినీ ఎంతో ఆకట్టుకుంది. అంతేకాకుండా మేనేజ్మెంట్ సమక్షంలో ప్రతి విద్యార్థులు కళాశాల పండితులకు సన్మాన సత్కారాలను సంప్రదాయ పద్ధతిలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల యాజమాన్యం మహిపాల్, వరప్రసాద్, రామిరెడ్డి, హరికృష్ణ, సంతోష్‌రెడ్డి విచ్చేసి విద్యార్థులను ఆశీర్వదించడమే కాకుండా వారు విద్యా భవిష్యత్తు గురించి వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దే విధంగా ముందుకు తీసుకెళ్తామని మనసా వాచా కర్మణా వారిని ఆశీర్వదించారు.

## నేడే ది చెన్నయ్ షాపింగ్ మాల్ ప్రారంభం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లో సువిశాలమైన పార్కింగ్, లెక్కకు మించిన వస్త్ర వైరెటీలు, అతితక్కువ ధరలతో అధునాతన హంగులతో రూపొందించిన ది చెన్నయ్ షాపింగ్ మాల్ సోమవారం గాంధీ జయంతి రోజున ఘనంగా ప్రారంభకానుంది. ఈ షాపింగ్ మాల్‌ను ప్రముఖ సినీనటి శ్రీతిశెట్టి ప్రారంభిస్తారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, కరీంనగర్ లోక్ సభ సభ్యులు బండి సంజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, జిల్ల పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి, 43వ డివిజన్ కార్పొరేటర్ నరిళ్ల ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. జబర్దస్త్ టీం సభ్యులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 17 షోరూంలతో నాణ్యమైన, నమ్మకమైన ధరలకు వస్త్రాలు, ఆభరణాల విక్రయాల్లో ఎంతోమంది ప్రజలకు చేరువైన ది చెన్నయ్ షాపింగ్ మాల్ 18వ షోరూంను ఉత్తర తెలంగాణకు కేంద్ర స్థానంగా ఉన్న కరీంనగర్‌లో ప్రారంభించడం సంతోషంగా భావిస్తున్నామని షాపింగ్‌మాల్ నిర్వాహకులు మద్రి జనార్ధన్ రెడ్డి, మద్రి వెంకట్‌రెడ్డి, మద్రి శశిధర్‌రెడ్డి, మద్రి జమునారెడ్డి, మద్రి మధుమతి తెలిపారు.

## ఘనంగా కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నిరంతర సేవ పరులు, కాంగ్రెస్ నాయకులు మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబురాలు అంబరాన్నంటాయి. మిత్ర మండలి సభ్యులు, అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, స్నేహితులు కేక్ కట్ చేసి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త జయపాల్ రెడ్డి చేసిన సేవలు కొనియాడుతూ.. శుభాకాంక్షలు తెలిపారు. అనాధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. రానున్న కాలంలో మరిన్ని సేవలు చేయాలని, ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.



# కరీంనగర్ వార్త

## తమ ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- డిప్యూటీ మేయర్**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 37వ డివిజన్‌లో స్వచ్ఛత సేవా హి ర్యాలీ నిర్వహించి, స్వయంగా రోడ్లను శుభ్రం చేశారు. అలాగే ఇంటి ముందుగాని, రోడ్లపైన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. అందరూ తమ తమ ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతిరోజు వచ్చే రిక్షా కార్మికునికి తడి పొడి చెత్తని వేరుగా చేసి ఇవ్వాలని అన్నారు. ఇంటి ఆవరణలో పనికిరాని వస్తువులు పాత కూలర్లు గాని, నీళ్ల నిలువ ఉండే ఖాళీ డబ్బాలు గాని, కొబ్బరి బొండాలు గాని, ఖాళీ టైర్లు గాని, ఇలాంటి వాటిని ఎట్టి పరిస్థితిలో ఇంటి ఆవరణలో ఉంచుకోరాదని తెలియజేశారు. కరీంనగర్ నగర ప్రజలందరి సహకారంతో స్వచ్ఛ సర్వేక్షన్‌లో దేశంలోనే మొదటి స్థానంలో ఉండేవిధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హెల్త్ ఎమర్జెన్సీ వెంటనే ప్రకటించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ప్రభుత్వం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ముకుంద లాల్ మిశ్రా భవన్‌లో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస వైద్య సదుపాయం ప్రజలకు అందుబాటులో లేదన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, జాండీస్ తదితర వ్యాధులు ప్రబలి ప్రతి కుటుంబంలో జ్వర పీడితులు ఉన్నారని, వారికి వైద్యం అందించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. జిల్లాలో వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి అన్ని రోగాలకు ఆరోగ్యశ్రీ వర్తింపజేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకట రెడ్డి, గిట్ల ముకుందరెడ్డి, జిల్లా నాయకులు పుల్లెల మల్లయ్య, తిప్పారపు సురేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మీసేవా కేంద్రాల్లో అధిక డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్**

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలో ఎక్కడ చూసినా మీ సేవ కేంద్రాల వద్ద పదుల సంఖ్యలో ఉంటున్నారని ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ నమోదు చేసుకోవడం కోసం బారులు తీసి ఉండడం వల్ల దీనిని ఆసరాగా చేసుకున్న మీసేవ కేంద్రాల యజమానులు అందిన కాడికి దోచుకుంటూ ఇష్టారీతిలో వీరిని దోచుకుంటున్నారని ఆరోపించారు. నియంత్రించాల్సిన రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. దీనిపై వెంటనే కలెక్టర్ దృష్టి సారించి అధిక వసూలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని యుగంధర్ ఒక ప్రకటనలో ఆదివారం డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డులు ఉచితంగా పంపిణీ చేయాలని ఆయన కోరారు. లేనివక్షంలో మీసేవ కేంద్రాల వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని యుగంధర్ హెచ్చరించారు.

# అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**

జూలపల్లి,ప్రభాతవార్త : మంత్రి కేటీఆర్ పర్యటన నెపంతో వివిధ ప్రజాసంఘాల,పార్టీల నాయకులను అరెస్టు చేసి స్టేషన్లకు చుట్టు తిప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసిన సిఐటియు,కాంగ్రెస్,ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, బిల్డింగ్ సంఘం నాయకులను జూలపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి నిర్బంధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అర్ధరాత్రి ఇండ్లల్లో కొచ్చి అరెస్టు చేసి అప్రజాస్వామికంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనల సందర్భంగా ప్రతిపక్ష పార్టీల,ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేస్తే తప్ప వాళ్ల కార్యక్రమాలు నిర్వహించుకోలేని దుస్థితికి చేరుకున్నారని అన్నారు. నిజంగా ప్రజల కోసమే పనిచేసే నాయకులైతే ఇంత భయపడాల్సినటువంటి అవసరం లేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికైనా తమ నిర్బంధ విధానాల్ని మానుకోవాలని,పోరాడుతున్న ప్రజా సమస్యలను పరిష్కరించి తన చిత్తశుద్ధిని నిరూపించుకొని,ప్రజల మన్ననలను పొందాలన్నారు. ఇలాంటి అరెస్టులు,నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని,మరింత ప్రజా పోరాటాలు పెరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి



ఆరేపల్లి మానస్,బిల్డింగ్స్ సంఘం నాయకులు వేల్పుల ఓదెలు,పూసాల రమేష్,చిలుముల రాజలింగు,మాచర్ల అంజయ్య,కాంగ్రెస్ నాయకులు మసూద్,కందుల అశోక్,అస్లాం,మీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది బిజెపి మాత్రమే

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణిప్రవీణ్**

**- పసుపు బోర్డు ఏర్పాటుకు నిర్ణయంపై జగిత్యాలలో సంబరాలు**

**- బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : పసుపుబోర్డు ప్రకటించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి,నిజామబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ చిత్రపటానికి పసుపు నీళ్లతో అభిషేకం చేసి బాణాసంచా కాల్చడం జరిగింది. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది కేవలం బిజెపి మాత్రమేనని,బిఆర్ఎస్ మాదిరిగా మాటలు మార్చే ప్రభుత్వం కాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు.మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటనలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో పసుపుబోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటన చేయడం పట్ల జగి త్యాల జిల్లా కేంద్రం లోని తహశీల్‌చౌరస్తా వద్ద బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణిప్రవీణ్,బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి మిఠాయిలను పంపిణీ చేశారు.పిఎం మోదీ,ఎంపి అరవింద్ చిత్రపటాలకు పసుపు నీళ్లతో అభిషేకం చేశారు.అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాట్లాడుతూ పసుపును ఆహార పదార్థాల్లోనే కాకుండా చర్మ సౌందర్య సాధనాలు,రంగుల పరిశ్రమలు,పరిమళ ద్రవ్యాల తయారీలో నేతలకు అలవాటేనని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి,జగిత్యాల పట్టణ అధ్యక్షులు అనిల్‌కుమార్,జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలవాల తిరుపతి, సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ కుమార్,జగిత్యాల జిల్లా మహిళా



మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి,జగిత్యాల రూరల్ మండల మహిళా మోర్చా అధ్యక్షులు పత్తి రామేశ్వర్,జగిత్యాల పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత,బిజెపి నాయకులు గంగరాజం,ఆముద రాజు,పవన్‌సింగ్, రవితేజ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండపల్లి మండల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రాజారాంపెల్లి గ్రామంలోని పెద్దమ్మగుడి ఆవరణలో ఎన్నిక నిర్వహించారు.ముదిరాజ్ సంఘం ఎండపల్లి మండల అధ్యక్షుడుగా కనకట్ల నర్సింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు,కరీంనగర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా సామాజిక మాధ్యమాల ఇంచార్జీ ఉత్తం శ్రీనివాస్‌ముదిరాజ్,తాటికొండ స్వరూప, నెల్లి శంకర్‌ముదిరాజ్,మేకపోతుల నరేంధర్,బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సురవేణ స్వప్నల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షులు బొమ్మరవేని రాజేశం ముది రాజ్, ఉపాధ్యాక్షులుగా రాయిల్ల శ్రీనివాస్,ఇప్పల రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా సబ్బ రవి,సంయుక్త కార్యదర్శిగా సబ్బ కేశవ్, కోశాధికారిగా బత్తిని రవి,డైరెక్టర్‌లుగా వన్ లచ్చయ్య,బొమ్మరవేని ఓదయ్య,నిమ్మ చంద్ర య్య,నిమ్మ రాజయ్య, ఇప్పల జితేందర్, సబ్బస్వామి,మండల లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. ఎండపల్లి మండల ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు మండలి శ్రీనివాస్, ఉత్తం కుమార్,ప్రధాన కార్యదర్శి రాయిల్ల మహేష్,సంయుక్త కార్యదర్శిగా మండలిసాయి కుమార్,కోశాధికారిగా తడవేని రవికుమార్, డైరెక్టర్లుగా మడిగల రమేష్,సభ శ్రీకాంత్, జనపురం తిరుపతి,సబ్బ మధు,వనం తిరుపతి, తడవేని అరుణ్,సబ్బ శ్రీకాంత్‌లు ఏకాంతంగా ఎన్నికయ్యారు.

# కొండాకు జోరుగా సన్మానాలు

సైదాపూర్, ప్రభాత వార్త:

వె - సైదాపూర్ మండలంలోని ఎగ్లాస్‌పూర్ గ్రామంలో పద్మశాలి సంఘం ఆవరణలో ఇటీవల సైదాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా నియమితులైన యువ నాయకులు వెన్కెపల్లి సర్పంచ్ కొండ గణేష్ ను ఎగ్లాస్‌పూర్ పద్మశాలి సంఘం కులస్థులు సంఘం ఆవరణలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. రానున్న రోజులలో మరెన్నో పదవులు ఆవరోహించాలని, గ్రామపద్మశాలి కులస్థులు తమ వెంట ఉంటామని కులస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.... రానున్న రోజులలో మీ అందరికి సహకారం నాకు ఎంతో అవసరం అని, ఎప్పటికైనా మీ అందరికి అండగా ఉంటామని, నన్ను సత్కరించిన ఎగ్లాస్‌పూర్ పద్మశాలి కుల సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ గ్రామ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, గుండేటి వెంకటేశం, వెన్నంపల్లి సహకార సంఘం వైస్ చైర్మన్ గుండేటి శ్రీనివాస్, కుల సభ్యులు వొడ్నాల శ్రీనివాస్, వొడ్నాల సత్యనారాయణ, రాపెల్లి రమేష్, రాపల్లి వీరస్వామి, రాపెల్లి రాజేశం, గాజుల కుమారస్వామి, గాజుల మనోహార్, గాజుల భాస్కర్, గాజుల హరీష్, మంచికట్ల కుమారస్వామి, ముషం తిరుపతి, గుండెటి రాయమల్లు, వేణు తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# బెస్ట్ సోషల్ లీడర్ అవార్డు అందుకున్న కాటిపల్లి లింగారెడ్డి..

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కాటిపల్లి లింగారెడ్డి బెస్ట్ సోషల్ లీడర్ అవార్డు అందుకున్నారు. విద్యా బోధన, పరిశోధనతో పాటు సామాజిక రంగంలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు అందించే బెస్ట్ సోషల్ లీడర్ అవార్డు 2023 సంవత్సరానికి గాను కాకతీయ ప్రభుత్వ కళాశాల హన్మకొండలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్‌గా విధులు నిర్వహిస్తున్న కాటిపల్లి లింగారెడ్డికి ప్రధానం చేశారు. దేశ వ్యాప్తంగా ఈ పురస్కారానికి ఇద్దరిని ఎంపిక చేయగా అందులో తెలంగాణ నుండి మన జమ్మికుంట మండలానికి చెందిన లింగారెడ్డి ఒకరు కావడం విశేషం. జైపూర్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రొఫెసర్స్ బిపి శర్మ, ఎన్‌డి మాథుర్, ఎస్ఎస్ మోడీ, రవికాంత్ మోడీ, అనిల్ మెహతా చేతుల మీదుగా లింగారెడ్డికి ఈ పురస్కారాన్ని అందజేశారు.

# శ్రమదానంచేసిన ప్రజా ప్రతినిధులు,అధికారులు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో అక్టోబర్ 2న మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని రుద్రంగి గ్రామ సర్పంచ్ తర్రె ప్రభాలత మనోహార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా జడ్‌పిటిసి గట్ల మీనయ్య పాల్గొన్నారు. సర్పంచ్ తో కలిసి ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం చేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా శ్రమదానం చేయాలని కోరారు. శ్రమదానం చేయడం వల్ల మన చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని ప్రజలకు తెలిపారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్, ఎంపివో సుధాకర్, ఏపిఎం రాజు, వార్డు మెంబర్లు గండి నారాయణ, పిడుగు లచ్చిరెడ్డి, చెప్యాల గణేష్, పల్లి గంగాధర్, మాడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, గుగ్గిళ్ళ వెంకటేష్, నాయకలు గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగా నర్సయ్య, బండారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షురాలు పూదరి రేణుక**

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అద్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వారి స్వగృహంలో మహిళలతో కలిసి ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అద్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి కోసం ప్రజల భవిత కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక ఆరు గ్యారంటీల హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఈ ఆరు గ్యారంటీలను ప్రతి గడప గడపకు తీసుకువెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకులు ఎడ్ల శ్రీవిద్య, నీలం రాజమ్మ, ఎల్ల లావణ్య, పెరుమాండ్ల జ్యోతి, పెరుమాళ్ళ రజిత, మద్దర్ల కవిత, కందుల సరోజన, పద్మ, లక్ష్మి, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో పతనం తప్పదు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఐటి రాష్ట్ర మంత్రి కెటిఆర్ రామగుండం, పెద్దపల్లికి వచ్చిన సందర్భంగా ముందస్తుగా సిపిఐ పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని సిపిఐ పార్టీ జిల్లా కమిటీ తరుపున సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం తీవ్రంగా ఖండించారు. ప్రజలకు మీరు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మేం కోరడం తప్ప ప్రజల పక్షాన నిలబడి మీరు ఇచ్చిన హామీలను అమలు చేయమంటే పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం మీ చేతగాని తనానికిఇదే నిదర్శనమని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో పతనం తప్పదని హెచ్చరించారు. పెద్దపల్లిలో ఉదయ్, రమేష్, మానస్ తదితరులు, పెద్దపల్లి



సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుల గౌతమ్ గోవర్ధన్, కె.కనకరాజు, కె.సునీల్, జిల్లా సమితి సభ్యులు మడ్డి ఎల్లాగౌడ్, మద్దెల దినేష్‌లను తదితరులను అరెస్ట్ చేశారని, వారిని అరెస్ట్ చేయడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన బల్మూరి వెంకట్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి బల్మూరి వెంకట్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మంజునాథ కాటన్ ఇండస్ట్రీస్ యజమాని అయిత యుగేందర్ కుమారుడు అయిత నితిన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతి చెందిన నితన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం పట్టణానికి చెందిన దాసారపు మల్లయ్య, మాజీ ఆప్కో డైరెక్టర్ అనారోగ్యంతో మృతి చెందగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అదే విధంగా పట్టణానికి చెందిన విలేకరి భూపతి సంతోష్ తల్లి రాజేశ్వరి శుక్రవారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బల్మూరి వెంకట్ వెంట జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, మండల అద్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, హుజురాబాద్ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, నాయకులు ఎగ్గని శ్రీనివాస్, కొత్తూరు సాగర్, ప్రభుదాస్, గందె మోహన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 29 వరకు రుణ మాఫీ మొత్తం రైతు ఖాతాల్లో జమా

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం బ్యాంక్‌లో రుణ మాఫీ అయిన రైతులందరికీ సెప్టెంబర్ 29 వరకు వచ్చిన రుణ మాఫీ మొత్తం వారి వారి పొదుపు ఖాతాల్లో జమా చేయడం జరిగిందని ఎస్‌బిఐ ముత్తారం బ్యాంక్ మెనేజర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైతే రెన్యూవల్ చేసుకొని రెగ్యూలర్‌గా ఉన్నారో వారికి మాత్రమే వారి పొదుపు ఖాతాల్లో రుణ మాఫీ జమా చేయడం జరిగిందని, రెన్యూవల్ చేసుకోని వారు, రెన్యూవల్ చేసుకునే అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బిజెపి నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు రావుల రాజేందర్ తండ్రి రాజయ్య గత మూడు రోజుల క్రితం మరణించాడు. ఆదివారం ఆయన కుటుంబాన్ని గోదావరిఖనిలో ముత్తారం మండల బిజెపి నాయకులు కలిసి పరామర్శించి, మృతుడు రాజయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ముత్తారం మండల బిజెపి అధ్యక్షులు పెయ్యాల కుమార్, సీనియర్ నాయకులు అమ్ము శ్రీనివాస్, దేవనూరి కొమురయ్య, మండల యూత్ నాయకులు కెక్కర్ల మహేష్ గౌడ్ తదితరులున్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

జమ్మికుంట, ప్రభాత వార్త:

కుటుంబంలో నెలకొన్న సమస్యల వల్ల మానసికంగా కృంగిపోయిన ఓ రైల్వే ఉద్యోగి రైలుకు ఎదురుగా వెళ్ళి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి గంగారపు రాజేందర్ (35) అనే వ్యక్తి గత కొద్ది మాసాలుగా జమ్మికుంటలో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. రైల్వే గేట్ మెన్ ఉద్యోగిగా పనిచేస్తున్న రాజేందర్ కుటుంబంలో సమస్యలు తలెత్తడంతో తీవ్ర ఇబ్బందులకు లోనయ్యాడు. ఆదివారం ఇంటిలో తలెత్తిన సమస్యతో ఒత్తిడికి లోనై ఎదురుగా వస్తున్న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఇబ్బందులకు లోనయ్యాడు. ఆదివారం ఇంటిలో తలెత్తిన సమస్యతో ఒత్తిడికి లోనై ఎదురుగా వస్తున్న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## చందుర్తి మండలంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రమదానం చేసి, రోడ్లను శుభ్రం చేశారు. మానవ హారం నిర్వహించి, స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఎంపివో ప్రదీప్, ఐకెపి ఎపిఎం రజిత, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసిన కొలుముల దామోదర ఫౌండేషన్

జూలపల్లి,ప్రభాతవార్త :



మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ,ఈ మేరకు ఆదివారం రోజున జూలపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో వివిధ నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబాలకు సహాయ,సహకారాలు అందించాలని అబ్బాపూర్ ఫౌండేషన్ ఇంచార్జ్ సభ్యులు కొమ్మ రాజేశం,కొలుముల దామోదర్‌యాదవ్‌కు సమాచారం అందించగ వారు తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం పంపించారు. గుంటి సంపత్,కత్తెర్ల అనిల్,పసునూటి శ్రవణ్,బండారి శంకర్ ఈ నాలుగు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేసిన ఫౌండేషన్ సభ్యులు. సింగిల్ విండో వైస్ చైర్మన్ పసుమాటి శ్రీనివాస్,కొమ్మ రాజేశం,భూమల్ల ఐలయ్య, తోంటి తిరుపతి,జక్కని మల్లేశం,జన్నరపు కాంతయ్య,కందుల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధి శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన రెడ్డి రాయమల్లు విష జ్వరంతో గత పది రోజుల క్రితం మృతి చెందాడు. ఆదివారం ఆయన కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, మృతుని కుటుంబానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి గౌడ్, కన్నూరి బాపు తదితరులున్నారు.

## బిఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి 10 మంది కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. మంథని నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆదివారం అన్నారం గ్రామంలో జడ్పి చైర్మన్ సమక్షంలో వారు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దుండె ప్రకాష్, బొడ్డు శ్రీనివాస్, పులిపాక రమేష్, పులిపాక ఎర్రమల్లు, అలిశెట్టి మహేష్, కంచర్లె కొమురయ్య ఉన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్ మేడగోని సతీష్ తదితరులున్నారు.

## కట్టలింగంపేటలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల జమున, ఉప సర్పంచ్ పర్శ రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘ నూతన అధ్యక్షులుగా పిట్టల అజయ్, ఉపాధ్యక్షులు కొలకాని భూమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్టల రాహుల్, నందగిరి నరేష్, మొగిలి రాజు, పిట్టల దేవయ్య, ప్రభాకర్, గల్లిపెల్లి శ్రావణ , శ్రీకాంత్, భూమేష్, బోయిని రంజిత్, పిల్లి నాగ మహేష్, సంతోష్, సాత్విక్, అక్షయ్ పాల్గొన్నారు.

# మోతే రిజర్వాయర్ కు బదులు కాలువ నిర్మాణం పనులు ప్రారంభం

- ఫలించిన ఎమ్మెల్యే కృషి
- 255 కోట్లతో మోతే కాలువల నిర్మాణం
- 30 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర ప్రభాతవార్త:



మోతే రిజర్వాయర్ కాలువ నిర్మాణ పనులు

చేపట్టడం తన కృషి ఫలించిందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈమేరకు గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ శివారులో ఓటి పనులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోతే రిజర్వాయర్ ద్వారా అనేక గ్రామాలు ముంపును గురి అయ్యే ప్రమాదం ఉన్నందున గతంలోప్రజల వద్ద నుండి పెద్ద ఎత్తున నిరసన రావడంతో రిజర్వాయర్ రద్దు చేసి అదే సంకల్పంతో కాలువ నిర్మాణం కోసం ముమ్మరంగా ప్రయత్నం చేశామని తెలిపారు. 255 కోట్ల నిధులతో సాగునీరు అందిస్తున్న అందుకు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వద్ద తాను చేసిన ప్రయత్నం కృషి ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజల చిరకాల వాంచ నెరవేరిందని అన్నారు. త్వరలోనే కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసి నియోజకవర్గంలోని గ్రామాల రైతులకు సాగునీటి కి మార్గం సుగమం కానుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అధిక నష్ట పరిహారం చొప్పదండి నియోజకవర్గంలోనే ఇప్పిస్తున్నామని అన్నారు. గతప్రభుత్వాలు మోతే ప్రాజేక్టు నిర్మాణం చేపట్టాలని 1000 కోట్ల రూపాయల ప్రతిపాదనలు చేశారు. మోతే ప్రాజేక్టుతో 11 గ్రామాలు ముంపునకు గురయ్యేవి. కాని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి మోతే రిజర్వాయర్ రద్దు చేసి 255 కోట్ల రూపాయలతో కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కాలువల నిర్మాణం ద్వారా గంగాధర, రామడుగు, చొప్పదండి మండలాల్లోని 11 గ్రామాల ఆయకట్టు సాగులోకి వస్తుందని అన్నారు. నిధులు విడుదల చేసి ముఖ్యమంత్రి చంద్రశేఖర్రావుకు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర రామడుగు మండలాల ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పథకాలను కార్యకర్తలు ఇంటింటికి తీసుకువెళ్లి ప్రచారం చేయాలి

-ఏఐసిసి ఎల్‌డిఎం కో ఆర్డినేటర్ శ్రీకాంత్

గంగాధర ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని ఏఐసిసి ఎల్‌డిఎం కో ఆర్డినేటర్ శ్రీకాంత్ అన్నారు. చొప్ప దండి నియోజకవర్గం బూత్‌లెవెల్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఏఐసిసి అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి తీరుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్లి ప్రచారం చేయడంతో పాటు బిఆర్‌ఎస్‌పార్టీ వైఫల్యాలను వివరించాలని అన్నారు. రానున్న 50 రోజులుప్రణాళిక బద్ధంగా పనిచేసి చొప్పదండి గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆశాబావాన్ని వ్యక్తం చేశారు. ఇందుకోసం చొప్పదండి నియోజకవర్గంలో మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, గోవురి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, చర్ల పద్మ, కూస రవీందర్, పులి ఆంజనేయులు,



బండ శకుంతల, గంగాధర, మల్యాల, కొడిమ్యాల, చొప్పదండి, రామడుగు మండలాల అధ్యక్షులు పురమల్ల మనోహర్, బొమ్మవేని తిరుపతి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, చెలివేరి నారాయణ, దొంగ ఆనందరెడ్డి, బూత్ ఏజెంట్స్ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# సింగిల్ విండోలో స్వచతా హి సేవా

చొప్పదండి ప్రభాతవార్త:



భారత ప్రదాని పిలుపు మేరకు పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి ఆధ్వర్యంలో స్వచతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పరిసరా ప్రాంతాలలో ఉన్న కలుపు మొక్కలు, నీటిగుంతలను పూడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యాక్షులు ముద్దం మహేష్‌గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, సిఇఒ కల్లెం తిరుపతి రెడ్డి,సిబ్బంది శంబయ్య, రాజేశం, తిరుపతి, రాజమౌళి, మహబూబ్ అలీ, శ్రీపాల్, మహిపాల్, విజయ్, శ్రీకాంత్, వెంకటరమణ, మోహన్, తదితరులు పాల్గోన్నారు.

## మెరుప చెరువు వద్ద చిన్నవంతెన నిర్మించాలి

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామములో గల మెరుప చెరువు క్రింద చిన్న వంతెన నిర్మించాలని మెరుప చెరువు నీటి సంఘం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి భూంరెడ్డి, బిజేపి నాయకులు మొగిలి మహేష్ కోరారు మెరుప చెరువు క్రింది భాగంలో రైతులు తమ పోలాలకు వెళ్లే వీలుగా పైపులైన్లు వేసుకోని రోడ్డు నిర్మించుకున్నారని ప్రతియేటా వర్షం పడడంతో మట్టి కొట్టుకుపోయి ఓర్రెల తయారు అవుతుందని అన్నారు. గత నాలుగేండ్లుగా రైతులు నానా ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని ప్రజా ప్రతినిధులు స్పందించి చిన్నవంతెన నిర్మించాలని వారు కోరారు.

# ఇంటింటికి కెసిఆర్ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



మన రాష్ట్రంలో ప్రతి ఇంటింటికి కెసిఆర్ చెపట్టిన సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిదిలోని రాగంపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన భూమి పూజ చేసి మాట్లాడారు. రాగంపేట గ్రామంలో ఐదు కోట్ల రుణమాఫీ జరిగిందని మండలంలో 60 కోట్లవరకు రైతులకు రుణమాఫీ ప్రభుత్వం చేసిందని తెలిపారు. రానున్న అసెంబ్లి ఎన్నికలలో మళ్లీ తననే ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, సర్పంచ్‌మామిడి లత రాజేశం, ఎంపిటిసి సింగిరెడ్డిక్రిష్ణారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ మినుపాల తిరుపతిరావు, జిల్లా కో ఆప్షన్ సంఘం కన్వీనర్ షఫిక్ రహ్మాన్ పాషా, నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య,గసికంటి సోనియా కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ ఖాజీపురాకి చెందిన సర్పరాజ్ ఆహ్మాద్‌ఖాన్ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం మిస్బా ఉల్ హక్ పక్షపాతంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట జగిత్యాల పట్టణ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,సయ్యద్ గౌస్,ఫరూక్,మెసిన్ తదితరులు ఉన్నారు.

# చొప్పదండి వార్త

## యంగ్ బాయ్స్ క్లబ్ అధ్యక్షునిగా జహీరోద్దిన్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ అధ్యక్షునిగా మహ్మాద్ జహీరోద్దిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాక్షులుగా బొడిగే రమేష్, ప్రధాన కార్యదర్శిగా గుంటిశ్యామ్‌కుమార్, కోశాధికారిగా ఎలిగేటి సంజీవ్, ప్రచార కార్యదర్శిగా సింహచలం విష్ణుమోహన్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటిని పలువురు ఘనంగా సన్మానించారు.

## చైర్మెన్ వెల్మ మల్లారెడ్డికి ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భారతదేశంలోనే అగ్రబాగాన నిలిచి అవార్డు అందుకోవడంతో సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి సంఘం ముఖ్య కార్యనిర్వహణాధికారి కల్లెం తిరుపతిరెడ్డి డైరెక్టర్ సత్తు నర్సయ్య రమణరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కొలిమికుంట గ్రామంలో స్వచ్చత హీసేవా కార్యక్రమంలో భాగంగా ఫ్యాక్స్ ఎరువులు గోదాం ఆవరణలో శ్రమదానం చేసిన అనంతరం వీరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, కార్యదర్శి ప్రవళిక, వార్డు సభ్యులు ఆకుల సురేష్, నాయకులు మల్యాల మహేందర్, నేరుమట్ల మల్లేశం, తోట ప్రభాకర్ రెడ్డి, సిఏలు తాళ్లపల్లి గంగ, మల్యాల సునిత, చొక్కల్ల తిరుపతి, ఆకుల వెంకటయ్య, బొంగొని నాగరాజు, పొత్తూరి తిరుపతి, తదితరులు పాల్గోన్నారు.

## తోగురుమామిడికుంటలో నవోదయ విద్యార్థుల స్వచత హిసేవా

చొప్పదండి ప్రభాతవార్త:




జవహర్ నవోదయ విద్యార్థులు మహత్మగాంధీ జన్మదినం సందర్భంగా చొప్పదండి పట్టణంలోని మొదటి వార్డులో గల తొగరుమామిడి కుంటలో ఎస్‌సి కాలనీలో స్వచత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి. మంగతయారు, కౌన్సిలర్ కొట్టె అశోక్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తో పాటు ఉపాధ్యాయులు పి.ఎమ్.కే రాయుడు, ఎస్.పి. అబ్దుల్ రహ్మాన్, కెటి ప్రసాద్, పి. మల్లికార్జున్, జి. నాగేశ్వర్, తదితరులు పాల్గోన్నారు. విద్యాలయ ప్రాంగాణంలో ఉపాధ్యాయులు రాధిక, ప్రియా కౌషిక్, ప్రమీల, నిమ్మి, మరియా తదితరులు పాల్గోన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

వేములవాడ, ప్రభాతవార్త.

కెసిఆర్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహా రావు అన్నారు. ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి రాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజుతో కలిసి ఆయన వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ సంఘం, సుతారి సంఘం, మోచి సంఘం, పూసాల సంఘం, శ్రీ రాజ రాజేశ్వర కార్పెంటర్స్ సేవ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు సమానంగా అందుతున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాలని సిఎంకెసిఆర్ అనుక్షణం పరితపిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, కుల వృత్తులను, చేతి వృత్తులను ప్రోత్సహిస్తూ వారు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారని మాట్లాడారు. వేములవాడ నియోజక వర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బరిలో నిలుస్తున్నానని, ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే వేములవాడ పట్టణాన్ని



అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ముదిరాజ్ కులస్తుల సంఘ భవనం, సుతారి కార్మికుల సమస్యల పరిష్కారం, కార్మిక సంఘం భవనం నిర్మాణంతోపాటు మిగతా పెండింగ్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సెలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, ఇప్పపూల అజయ్, అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల కమిషన్‌కు మహిళా ఫిర్యాదు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు తన భూమిని ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మేడికాల లక్ష్మి (60) అనే మహిళ జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. తన భర్త చనిపోయిన తరువాత పోలీసుల అండదండలతో తన భూమిని ఆక్రమించి, దారిలో నుంచి వెళ్లకుండా అడ్డుకుంటూ దాదాపు గత ఎనిమిదేళ్లుగా ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి గతంలో చందుర్తి పోలీస్ స్టేషన్‌లో తాత్కలిక ఉద్యోగిగా చేరి, పోలీసుల అండదండలతో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, మహిళా జాతీయ మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేసింది. తన



చుట్టూ పక్కల ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి, దారి లేకుండా చేశాడని, గతంలో చందుర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఆత్మహత్య యత్నం చేస్తే పోలీసులు అడ్డుకున్నారని, ఇప్పటికీ పోలీసు అధికారులు పట్టించుకోలేదని, రెవెన్యూ అధికారులకు, కలెక్టర్‌కు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసిన సర్వే కానీ, విచారణ కానీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మహిళా జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించింది. ఫిర్యాదును స్వీకరించిన కమిషన్ కేసు నమోదు చేసినట్లు ఈ మెయిల్ ద్వారా సమాచారం అందించారు.

# ముత్తారం కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ రామగుండం పర్యటన సందర్భంగా ముత్తారం కాంగ్రెస్ నాయకులను పోలీసులు ఆదివారం ముందస్తుగా అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తం లించారు. అరెస్టయిన వారిలో ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి, అడవీ శ్రీరాంపూర్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పరి సదయ్య, కేశన పల్లి గ్రామ బిసి సెల్ అధ్యక్షులు కశ్వోజుల శ్రీనివాస్, సోషల్ మీడియా ముత్తారం మండల ఇన్‌ఛార్జి కోల విజయ్ గౌడ్, సీనియర్ నాయకులు బక్కతట్ల కుమార్ యాదవ్, మూగ రవీందర్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టలను తీవ్రంగాఖండించారు. అభివృద్ధి చేస్తే బంగారు తెలంగాణలో అక్రమ అరెస్టలు ఎందుకని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నియంత పాలన నశించాలని, దళిత బంధు, బిసి బంధు, డబుల్ బెడ్ రూం ఇళ్లు అర్హులైన వారికి ఇవ్వాలని, కమీషన్లు తీసుకొని బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇస్తు న్నారని, ప్రశ్నిస్తే అరెస్ట్ చేయడం ప్రజాసా మ్య విరుద్ధమని, నియంత ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు గద్దె దింపుతారని అన్నారు.

# ముత్తారం బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర మంత్రి కెటిఆర్ పెద్దపల్లి జిల్లా పర్యటన నేపథ్యంలో ముత్తారం మండల బిజెపి నాయకులను ముత్తారం పోలీసులు ఆదివారం ముందస్తుగా అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తలరించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పెయ్యాల కుమార్ మాట్లాడుతూ గోదావరిఖనిలో మంత్రి కెటిఆర్



బహిరంగ సభ జరుగుతుంటే ముత్తారం బిజెపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడమే సరికాదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలనలో విఫలం అయ్యిందని, అందుకే ప్రతిపక్ష నాయకులను ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన నేపథ్యంలో ఆయా ఏరియాల్లో పోలీసులతో అక్రమంగా అరెస్ట్ చేయిస్తున్నారని ఆయన అన్నారు. ఇక రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు చరమ గీతం పాడుతారని అన్నారు. అరెస్టయిన వారిలో సీనియర్ నాయకులు అమ్ము శ్రీనివాస్, దేవనూరి కొమురయ్య, కెక్కర్ల మహేష్, ఎర్ర నరేష్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

**కుల సంఘాల మద్ధతు కోరిన మాజీ జడ్పి చైర్ పర్సన్ తులా ఉమా**

చందుర్తి, ప్రభాతవార్త.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, మద్ధతు నివ్వాలని కరీంనగర్ మాజీ జడ్పి చైర్ పర్సన్ తులా ఉమా అన్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో కురుమ సంఘ సభ్యులను ఆదివారం కలిసి మద్ధతు కోరారు. అలాగే రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో కూడా కుల సంఘాలను కలిసి మద్ధతు కోరారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, మద్ధతు నివ్వాలని కుల సంఘాల సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ వార్త

# పారిశుద్ధ్య పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**- మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి**

వేములవాడ, ప్రభాతవార్త.



పారిశుద్ధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పట్టణంలోని అన్ని వార్డులలో పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను తెలియజేస్తూ అందరూ కూడా ప్లాస్టిక్ వాడకం తగ్గించి, తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తూ పరిసరాల పరిశుభ్రతకై కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ సూచించారు. ఏ గంట ఏక్ సాతిలో భాగంగా పట్టణ ప్రజలు పాల్గొని సమాధానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మెనేజర్, సిబ్బంది, పట్టణ ప్రజలు, కౌన్సెలర్లు, బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ధూప దీప నైవేద్య శిక్షణ తరగతులు ప్రారంభం

వేములవాడ, ప్రభాతవార్త.



రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశంతో రాజన్న ఆలయంలో 3 రోజుల పాటు నిర్వహించే పునఃశ్చరణ అర్చక శిక్షణా తరగతులను ఆదివారం రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌లో ప్రారంభించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని దూప దీప నైవేద్యం అర్చకులకు ఆగమాలలో శిక్షణ పొంది, నైపుణ్యం పెంపొందించుటకు శిక్షణ ఇవ్వనున్నారు. దాదాపు 250 మంది అర్చకులు పునశ్చరణ తరగతుల శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ ఎ.చంద్రశేఖర్, పి.సత్యనారాయణ, కరీంనగర్ దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్, గ్రూప్ టెంపుల్ ఈఓ ఉడుతల వెంకన్న, దేవాదాయ శాఖ సిబ్బంది కృష్ణా రెడ్డి, ఆర్వి రమణా రెడ్డి, రాజన్న ఆలయ ఏఈవో హరికిషన్ ఉన్నారు.

# ప్రధానిమోడీకి ధన్యవాదాలు తెలిపిన ఎంపి అరవింద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పసుపు బోర్డు ప్రకటించిన భారత ప్రధాని నరేంద్రమోడీకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపిన నిజామా బాద్ ఎంపి దర్మపురి అరవింద్.ఈ సందర్భంగా బోర్డు కార్యాచరణ దాల్చ డంలో కీలకపాత్ర పోషించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ఎప్పటికీ ఋణపడి ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో చొరువతో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు తెలంగాణ ఇంచార్జీ,జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్,రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి,ప్రతి ఒక్క పసుపురైతు తరుపున కృతజ్ఞాభివందనాలు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతను ప్రతీ ఒక్కరూ పాటించాలి

## మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పరిసరాల పరిశుభ్రతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, స్వచ్ఛత పాటించాలని మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్, చైర్ పర్సన్ ముత్యం సునీత అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలో ఏ తారీకు ఏక్ గంట ఏక్‌సాత్ కార్యక్రమాన్ని కౌన్సెలర్లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ తమ పరిసరాలపై శ్రద్ధ వమించాలని, ఇంటి చుట్టూ పక్కల పరిసరాలు పరిశుభ్రంగా మారాలంటే ప్రతీ ఒక్కరూ శుభ్రత పాటించాలని, తద్వారా కాలనీ పరిశుభ్రంగా మారుతుందని, పట్టణం పూర్తిగా చెత్త రహిత కాలనీగా మారుతుందని అన్నారు. కాలనీలు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని, వ్యర్థ పదార్థాలను విధిగా మున్సిపల్ వాహనం వచ్చినప్పుడు అందించాలని, రోడ్లపై మురుగు కాలువలలో పడవేయవద్దని, కాళీ ప్రదేశాలలో పిచ్చి మొక్కలు లేకుండా తొలగించి శుభ్ర పరచాలని సూచించారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటే దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఉంటాయని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు విధిగా శుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం



శ్రమదానం చేపట్టి, పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఈ సందర్భంగా కాలనీలో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఆయా వార్డు కౌన్సెలర్ల ఆధ్వర్యంలో వార్డు ఆఫీసర్లు శ్రమదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ, వార్డు కౌన్సెలర్లతోపాటు మున్సిపల్ మెనేజర్ అలీముద్దీన్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో మృతి చెందిన 18 గొర్రె, మేక పిల్లలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఊర కుక్కలు చేసిన దాడిలో 18 గొర్రె, మేక పిల్లలు మృతి చెందినట్లు యజమాని అన్న సమ్మయ్య బోరున విలపిస్తున్నాడు. సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం తాను ఆదివారం రోజున ఉదయం తన గొర్రెలను మేత మేపటానికి బయటకు తీసుకు వెళ్ళే క్రమంలో ఇంటి వద్ద ఉన్న గొర్రె, మేక పిల్లలను ఇంటి ముందు ఉన్న పశువుల పాకలో ఉంచి వెళ్ళగా, పాక చుట్టు ఉన్న ఇనుప జాలీలను ఊర కుక్కలు తోసుకొని లోపలికి వెళ్ళి 18 గొర్రె, మేక పిల్లలను నిర్దాక్షిణ్యంగా మెడలు కొరికి చంపి వేశాయని, కొట్నింటిని తిన్నాయని అన్నాడు. సంఘటన స్థలాన్ని సందర్శించిన యాదవ సంఘ మండల అధ్యక్షుడు ముక్కెర సదానందం బాధిత కుటుంబాన్ని ఓదార్చి సానుభూతి తెలిపాడు. సదానందం మాట్లాడుతూ గ్రామంలో కుక్కలు, పందులు, కోతుల బెడద ఎక్కువైందని, ప్రజలు వీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఊర కుక్కల బెడద తప్పించడానికి



ప్రజాప్రతినిధులు తగిన చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు. ఇందులో యాదవ సంఘ నాయకులు ముక్కెర మల్లేశం, కాశవేణి ఓదెలు, చౌదరి మనోజ్, పోతరవేని అనిల్, యాదవ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు శ్రమదానంలో పాల్గొనాలి

జమ్మికుంట, ప్రభాతవార్త.

సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు శ్రమదానంలో పాల్గొని రోడ్లను, మురికి కాలువలను శుభ్రం చేయాలని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ స్వప్న కోటి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధేశాల మేరకు అక్టోబర్ 1న ఆదివారం ఉదయం 10 గంటలకు ఒక గంట పాటు శ్రమదానం చేయాలని ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 30 వార్డులలో ఒక గంట పాటు స్వచ్ఛత హీ సేవా శ్రమదానం చేసి రోడ్లను, మురికి కాలువలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరో వచ్చి శుభ్రం చేస్తారని చూడకుండా ఎవరికి వారే తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. సామాజిక బాధ్యత కోణంలో ఆలోచించి తమ సమీపంలో గల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు శ్రమదానంలో



పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్పిలతో పాటు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాములోరిని దర్శించుకొన్న వినోద్‌కుమార్ సతీమణి

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారావ ం చ ంద్ర స్వామి దేవస్థానాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ దంపతులు, బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆమెకు శాలువా కప్పి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ కనుమల్ల విజయ, గ్రామ సర్పంచులు, ఎంపిటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరిన గ్రామపంచాయతీ కార్మికులు

జమ్మికుంట రూరల్, ప్రభాతవార్త:



జమ్మికుంట మండలంలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు, వారు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకోసం ఆదివారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి, అంకుషాపూర్ పనిచే స్తున్న పంచాయతీ కార్మి కులు కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరి వెళ్ళారు. తెలంగాణ గ్రా మప ంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా జమ్మికుంట మం డలంలోని గ్రామపంచాయతీ కార్మి కులందరూ సంఘటితంగా ఛలో కరీంనగర్ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరి వెళ్ళారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు మా పోరాటం ఆగదని ఈ సందర్భంగా కార్మికులు తెలిపారు.

# ధర్మపురి వార్త

## రామగుండం నగర పాలక సంస్థలోశ్రమదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సిబ్బంది ఆదివారం ఉదయం శ్రమదానం చేసి కార్యాలయ ఆవరణ అంతా పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా నగర కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్ చీపురు పట్టి ఊడ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 1వ తేదీన అయియే, ఏక సాత్ మిల్ కర్, కరే శ్రమ్ దాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ త్రయంబకేశ్వర్ రావు, అధికారులు రాజలింగం, శంకర్ రావు, బీచుపల్లి తిరుపతి, పబ్బాల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధూకర్, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రత్యేక శ్రమదానం మడిపల్లి గ్రామ సర్పంచ్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



గ్రామంలోని ప్రతి ఒక్కరు శ్రమదానంలో పాల్గొని రోడ్లను శుభ్రం చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు అన్నారు. సామాజిక బాధ్యతగా భావించి తమ సమీపంలో గల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు శ్రమదానంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోషిణి సత్యనారాయణ, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ ముత్యాల పరశురాములు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, మహిళా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోవిందా కళ్యాణం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో ఆదివారం గోవిందా స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామితో అలువెలి మంగ, పద్మావతి ఉత్సవ విగ్రహాలను పూలతో అందగా అలంకరించగా కళ్యాణానికి ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించగా భాజ భజంత్రీలు వాయించగా వివాహానికి హాజరైన వందలాది భక్తుల నడుమ నడుమ వేద పండితుడి మంత్రోచ్ఛరణాలతో కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మంథనిలో కాంగ్రెస్ గెలుపుకు తోడ్పాటు అందిస్తాం

## కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిదుల ఆత్మీయ సమ్మేళనం

మంథని - ప్రభాతవార్త

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించటనానికి తాము అంకిత భావంతో కృషిచేస్తామని మంథని మండల కాం గ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్‌హాల్‌లో మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర ంలో ఏర్పాటు చేసిన ఈ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనంలో ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాజా ప్రజాప్రతినిదులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో ఘనవిజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని మంథని నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించే తమ నాయకుడు శ్రీదర్‌బాబు కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉంటారని వారు అన్నారు. అధికార పార్టీ నాయకులు చూపే ఆశలకు లొంగిపోవద్దని అవి తాత్కాలికంగా మాత్రమే పనిచేస్తాయన్నారు. 9 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ మరో 100రోజుల్లో అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే మన ప్రభుత్వమేనని



దీనికోసం కాంగ్రెస్ కార్యకర్తలు మనస్పర్థలు వీడి అందరు కలిసిమెలసి పార్టీ విజయం కోసం కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని గ్రామాలను పూర్తిస్తాయిలో అభివృద్ధి పరుస్తాని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికలకు కీలక సమయం కావటంతో ప్రతి ఒక్కరు పార్టీ విజయం కోసం ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు నూకల బానయ్యతో పాటు మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఎక్లాస్‌పూర్లలో 6 గ్యారెంటీ పథకాల ప్రచారం

మంథని రూరల్ - ప్రభాతవార్త



కాం గ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామని ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాల ప్రచారాన్ని ఆదివారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6గ్యారెంటీ పథకాలకు సంబంధించిన స్టిక్కర్లను గ్రామంలో బైక్‌ద్వార ప్రచారాన్ని నిర్వహించి ఇంటింటికి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంథని సత్యం, మంథని లింగయ్య, పేరవేన లింగయ్యయాదవ్, భీముని లింగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆదివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్ అధ్యక్షత వహించారు. జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు సివి జీవన్ రాజు, ఎల్.రాజయ్య, నూనె రాజేశం, ఎ.సుందరి, సత్తయ్య వందకు పైగా వయోవృద్ధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి, వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి, చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సామాజిక సేవ చేస్తున్న వయో వృద్ధులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సూపరింటెండెంట్ కొట్టె రాజయ్య, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ ఎం.రఫీ, అనిల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఊరేగింపు

గోదావరిఖని, ప్రభాతవార్త.

మహ్మద్ ప్రవక్త సల్లె వలే వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా తనీమ్ అహెలే సున్నత్ వలే జమాత్ కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని గాంధీనగర్‌లోని నురాని మదర్సా నుంచి ప్రధాన చౌరస్తా వరకు ఊరేగింపు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలాన నసీర్, షేక్ హాజీ అలీ, తనీమ్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ షరీఫ్ సాహెబ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీక్, నాయకులు నజీమోద్దీన్, మసీదు కమిటీల అధ్యక్షులు షేక్ అలీ, రియాజ్ బేగ్, సయ్యద్ జానీ, ఖాజీం, హబీబ్బేగ్, సర్వర్ హుస్సేన్, మౌలానా బద్రోద్దీన్, మౌలానా హబీబుల్ రహమాన్, మౌలానా అక్బర్, మీర్ జాకీర్, హుస్సేన్, లియాకత్ అలీ బేగ్, మున్వర్, మోబీన్, గౌస్, అస్లాం, ఫుర్ఖాన్, అజ్మత్ బేగ్, ఇలియాజ్, అఖ్కా, సర్దార్, బాజీ, తాజ్, ఫయాజ్, మొయిన్, ఖాజా హుస్సేన్ తదితరులున్నారు.



## ప్రజా ఆశీర్వాద యాత్రకు బస స్థలం ఏర్పాటు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



ప్రజా అశీర్వాద యాత్ర నిర్వమిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్తి పుట్ట మధు కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని శ్రీరాంనగర్‌లో బస చేయటానికి బిఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లు చేశారు. శ్రీరాంనగర్‌లో ఎంపిక చేసిన స్థలంలో చదునుచేసే కార్యక్రమాలు ఆదివారం చేపట్టారు. ఈ బస చేసే ప్రదేశాన్ని బిఆర్ఎస్ మండలఅధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ బొల్లంపల్ల శంకర్‌గౌడ్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఇనగంటి బాస్కర్‌రావు, ఎఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, నాయకుల గడప కృష్ణమూర్తి, అనిల్‌గౌడ్, పోలుదాసరి సాయికుమార్, మారబోయిన ముత్యాలు యయాదవ్ తదితరులు పాల్గొన్నారు

## కమాన్‌పూర్‌లో స్వచ్ఛరహిత ర్యాలీ

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఆదివారం డిపివో చంద్రమౌళి ఆద్వర్యంలోపే స్వచ్ఛ రహిత ర్యాలీని నిర్వమించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు వార్డులో ర్యాలీనిర్వహించి ప్రజలకు స్వచ్ఛతపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్, ఇంచార్జీ పంచాయతీ కార్యదర్శి బొగె వికాస్‌కుమార్, ఎంపివో శేషయ్యసూరి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనికి కెటిఆర్ రాకతో మంథనిలో ప్రతిపక్షనాయకుల ముందస్తు అరెస్టు

మంథని - ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ గోదావరిఖనికి వివిధ అభివృద్ధి కార్యాక్రమాలను ప్రారంభించటానికి ఆదివారం వచ్చిన సందర్భంగా మంథనిలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. గోదావరిఖని ప్రాంతానికి మంత్రి కెటిఆర్ వస్తే మంథనిలో ఎందుకుప్రతిపక్ష నాయకులను అరెస్టు చేస్తారని వారు ప్రశ్నించారు. కమీషన్లు తీసుకుని ప్రభుత్వ పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇస్తున్నారని దీనిపైన ప్రశ్నిస్తే ముందస్తు అరెస్టు చేయటం శోచనీయమన్నారు. ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టును ప్రతిపక్ష పార్టీలు ఖండించాయి, ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, యూత్ అద్యక్షుడు ఎరుకల ప్రవీణ్, బిజెపి మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, చిలువరి సతీష్‌కుమార్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, సిపిఎం నాయకులు బూడిద గణేష్, ఆర్ల సందీప్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల అందజేత

మంథని - ప్రభాతవార్త




సహాయ చారిటబుల్ ట్రస్టు కోశాధికారి కొమురోజు సురేష్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని నిరుపేద మహిళ అయిన బండ మల్లమ్మకి నిత్యవసర సరుకులను అందించారు. సహాయచారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో పేదలకు సహాయం చేసే కార్యమంలో బాగంగా ఈ సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ మేడగోని వెంకటేశ్‌గౌడ్, వైస్ చైర్మన్ బొద్దు సతీష్, కార్యదర్శి బుద్దార్థి సతీష్‌కుమార్, డైరక్టర్లు ఐతు డేవిడ్, నార్ల విజయభాస్కర్, సభ్యులు కుడుదుల రంజిత్, తాటి అజేయ్, రాపర్తి అఖిల్ తదితరలు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాలు లేని సమాజం కావాలి

- ప్రేమానురాగాలు, ఆప్యాయతలను ఈనాటి తరానికి వృద్ధులు అందించాలి
- జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వృద్ధాశ్రమాలు లేని సమాజ స్థాపనకు,ప్రేమానురాగాలు,ఆప్యాయతలను ఈనాటి తరానికి వృద్ధులు అందించాలని జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు.ఆదివారం ఐడిఓసిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆమె అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భావితరాల వారికి సంస్కార వంతమైన సమాజాన్ని అందించే విధంగా అనుభవాలను పంచాలనీ,జీవితంలో నేర్చుకున్న అనుభవాలను ప్రతి కుటుంబంలోని ఈనాటి తరానికి అందించాలని కోరారు.నాటి పెద్దల వద్ద కూర్చొని సంస్కారం నేర్చుకున్నామని,ఈనాటి పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లకు అలవాటు పడుతున్నారని అన్నారు.ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వృద్ధులకు భరోసా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆసరా ఫించన్లు మంజూరు చేస్తున్నదని అన్నారు.జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి తల్లిదండ్రులను ప్రేమగా,ఆప్యాయంగా,దేవునికి ప్రతిరూపాలుగా చూసుకోవాలని అన్నారు.సమాజానికి నైతిక విలువలను వయెవృద్ధులు అందించాలని అన్నారు.వృద్ధుల సమస్యలను,సహకారాన్ని 14567 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్‌చేసి తెలియపరచవచ్చని అన్నారు.తల్లిదండ్రులను సరిగా చూడని వారిపై మెయిన్‌టేన్స్ యాక్ట్ ప్రకారం వారి పిల్లలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో వృద్ధులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తూ,ఆసరా ఫించన్లు అందిస్తున్నదని తెలిపారు.వయోవృద్ధుల కోసం భవన నిర్మాణానికి సహకరిస్తున్నామని తెలిపారు.అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ కుటుంబం సంతోషంగా ఉంటే బలమని,కోపం,అసూయ,ద్వేషాలను వీడనాడాలని అన్నారు.ఒకి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,వృద్ధుల సంక్షేమం కోసం మాట్లాడారు.అనంతరం జిల్లాలోని వృద్ధులను శాలువాలతో సత్కరించారు.అంతకుముందు సీనియర్ సిటిజన్ పిలుపు పుస్తకాన్ని మొగులు పూస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి,వృద్ధుల ఆరోగ్య పరీక్షలకు రక్త నమూనాలను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరేష్,అదనపు ఎస్పీ ప్రభాకర్,వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు హరి కిషన్,సంఘాల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక హరి దంపతులకు ఆహ్వానం పలికిన మంత్రి కేటీఆర్

- మరో కాంగ్రెస్ కార్పొరేటర్, ఇతర నాయకులు బిఆర్ఎస్‌లో చేరికలు
- హరి ప్రసంగం ఆకర్షించింది కేటిఆర్ కితాబు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నాయకుడు, ఓపెన్‌కాస్ట్ కాంట్రాక్టు కార్మిక నాయకుడు కౌశిక హరి, ఆయన భార్య 22వ డివిజన్ మున్సిపల్ కార్పొరేటర్ కౌశిక లత (భాజాపా) 41వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గాదం విజయ మరికొంత మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కెటిఆర్ వారి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకత్వంపై విశ్వాసంతో ఈ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌశిక హరి రాజకీయ ఉపన్యాసం తనకు చాలా నచ్చిందని, భవిష్యత్‌లో హరి సూచనల ప్రకారం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నాలు చేస్తామని, అలాగే కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కెటిఆర్ ప్రకటించడం సభలో హైలైట్‌గా నిలిచింది. హరి చేరికతో యువకుల నుంచి ఆనంద కేకలు వినిపించాయి. దీంతో మంత్రి కెటిఆర్ మరింత ఆనంద పడ్డట్లు కనిపించింది.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి కేటిఆర్

- రూ.60 కోట్లతో ఇండస్ట్రీయల్ పార్కు, రూ.30 కోట్లతో ఐటి టవర్
- రూ.100కోట్ల అభివృద్ధి పనులకు శంకస్థాపన





**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని పట్టణంలో ఆదివారం పర్యటించిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కలిసి ఆయన పాల్గొన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగిన శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ 60 కోట్లతో నిర్మించే ఇండస్ట్రీయల్ పార్కు, 30 కోట్లతో నిర్మించే ఐటి టవర్, 100 కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులతో చేపట్టే రామగుండం పట్టణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి కెటిఆర్ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 76 గృహలక్ష్మి లబ్ధిదారులకు, కుర్జు కమ్మి భూముల లబ్ధిదారులు 479 మందికి గాను 6గురికి పట్టాలు ఇచ్చి పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా రామగుండం నియోజక వర్గంకు సంబంధించి 54 మంది మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను, గృహలక్ష్మి పథకం మొదటి విడతలో రామగుండం నియోజక వర్గం మొదటి దశలో మంజూరు చేసిన ఇండ్లకు, దళిత బంధు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతకాని, పోలీస్ హసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఇతర ప్రజాప్రతినిధులు, సిపి రెమా రాజేశ్వరీ, డిసిపి వైభవ్ గైక్వాడ్, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



**కోరుట్ల, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తుందని కోరుట్ల ఎమె మ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని జిఎస్‌గార్డెన్స్‌లో 6,7,8,23,2,45,31,32,33ల వార్డుల్లోని ప్రజలకు పెన్షన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో లబ్ది చేకూరుతుందన్నారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని దేశంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఏదో ఒక్క పెన్షన్ రూపంలో వస్తుందని, ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా పథకాలు తెలంగాణలో మాత్రమే ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పెన్షన్‌లు వస్తున్నటువంటి నియోజకవర్గం కోరుట్ల అన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ గారి నాయకత్వాన్ని గెలుపించాలని కోరారు. మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూప వెంకట్రావ్, బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# యాదవ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి కాల్వ నర్సయ్య యాదవ్

- కుల వృత్తులను కాపాడే దిశగా కేసీఆర్ చేయూత
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** యాదవ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి కాల్వ నర్సయ్య యాదవ్ అని, ఆయన ఆశయాలను నెరవేర్చాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన యాదవ సంఘం నాయకులు దివంగత కాల్వ నర్సయ్య యాదవ్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మాట ఇస్తే తప్పని కులం యాదవ కులం అని, పేదల సంక్షేమం కోసం చివరి వరకు పనిచేసిన వ్యక్తి నర్సయ్య యాదవ్ అని కొనియాడారు. బొమ్మకల్ గ్రామంలో యాదవ సంఘానికి గతంలోనే స్థలం కేటాయించి ఇప్పటికే 15 లక్షలు కేటాయించడం జరిగిందని, వాటితో పాటు మరో 10 లక్షలు అదనంగా కేటాయిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. యాదవుల ఆరాధ్య దైవం అయిన శ్రీ కృష్ణుడి దేవస్థానం నిర్మాణం ఇస్కాన్ వారిచే నగరంలో రూ.20కోట్లతో నిర్మించనున్నమని, అందుకుగాను 3 ఎకరాల స్థలాన్ని ఇప్పటికే కేటాయించడం జరిగిందని అన్నారు. సమైక్య పాలనలో కులవృత్తుల పట్ల వివక్ష చూపి కులవృత్తుల ధ్వంసం చేశారని, కానీ స్వయంపాలనలో కుల వృత్తులను కాపాడే దిశగా కేసీఆర్ చేయూత అందిస్తున్నారని అన్నారు.



# సింగరేణి ఆర్జీ 1లో 97శాతం బొగ్గు ఉత్పత్తి

- జిఎం చింతల శ్రీనివాస్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో సెప్టెంబర్ మాసంలో 3,17,300 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంకు గాను 3,07,177 టన్నులతో 97శాతం ఉత్పత్తి సాధించామని జిఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలో వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగిందని, రానున్న రోజుల్లో వంద శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తామని తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలో ఇప్పటి వరకు 1619 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్‌వాలిడేషన్ అవగా, 1397 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించామని, అదేవిధంగా 126 మందికి 25లక్షల చొప్పుల లంసమ్ అమౌంట్ తీసుకోవడం జరిగిందని, 13 మందికి ఎంఎంసి ద్వారా నెలకు 26వేల చొప్పన ఇవ్వటం జరిగిందని, ఇప్పటి వరకు ఆర్జీ 1 ఏరియాలో మొత్తం 1536 మందికి లబ్ధి చేకూరిందని తెలిపారు. సిపిఆర్ఎంఎస్ ద్వారా ఇప్పటి వరకు 5353 మందికి మెడికల్ కార్డులను, పదవీ విరమణ పొందిన కార్మికులకు అందించడం జరిగిందని జిఎం తెలిపారు. 5021 మంది తమ కార్డులను రెన్యూవల్ చేసుకున్నారని, 332 మంది ఇంకా రెన్యూవల్ చేసుకోవాల్సి ఉందని తెలిపారు. ఇప్పటి వరకు ఉద్యోగ పదవీ విరమణ పొందిన అందరూ రూ.40వేలు చెల్లించి తమ దరఖాస్తులను 2023 డిసెంబర్ 31లోపు గనులు, డిపార్ట్‌మెంట్‌లలో సమర్పించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా జిడికె ఓసిపి 5లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా తగు చర్యలను చేపట్టడం జరుగుతుందని, క్వారీలో వర్షపు నీటిని తరలించేందుకు హైకెపాసిటీ మోటార్లను ఏర్పాటు చేశామని జిఎం తెలిపారు. బొగ్గు రవాణా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించేందుకు కలిసికట్టుగా పని చేస్తున్నామని తెలిపారు.